అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 19 మార్చి 2025 పేజీలు : 04

వాల్మీకి, బోయలను ఎస్టీల్లో చేర్చండి

ప్రభుత్వ విప్ కాలవ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసిన ప్రజా ప్రతినిధుల బృందం.

రాయదుర్గం, మార్చి 18 ప్రభాతవార్త:

రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు చెందిన వాల్మీకి, బోయలను షెడ్యూల్ తెగల్లో చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వాల్మీకి సామాజికవర్గ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల బృందం విన్నవించింది. భావితరాల భవిష్త్ ను దృష్టిలో ఉంచుకొని కేంద్రానికి త్వరగా సానుకూల నివేదిక అందించాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు గుమ్మనురు జయరాం, పార్థసారథి, ఎమ్మెల్సీ బిటి.నాయుడులు మంగళవారం అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబరులో ఆయనకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోని వాల్మీకి, బోయలు సామాజికంగ, ఆర్థికంగా చాలా వెనుకపడ్డారని గుర్తు చేశారు. ఆరు దశాబ్దాలకు పైగా తమ న్యాయమైన సమస్యకు పరిష్కారం లభించలేదని తెలియజేశారు. ఎన్డీయే కూటమి బలపర్చుతున్న ప్రభుత్వమే కేంద్రంలోనూ అధికారంలో ఉన్నందున మీ మీదే సామాజికవర్గ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని చంద్రబాబుకు వివరించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే ఈ అంశంపై రాష్ట్ర శాసనసభ, శాసన మండలిలో సుదీర్ఘంగా చర్చిండం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించాలని ఏకగ్రీవ తీర్మానాన్ని కేంద్రానికి పంపామని గుర్తు చేశారు. ప్రొఫెసర్ సత్యపాల్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటిని నియమించారని వివరించారు. సదరు కమిటి సిఫార్సు మేరకు మీ ఆధ్వర్యంలో 2017లో కేంద్రానికి సానుకూల నివేదిక పంపిన విషయాన్ని గుర్తుచేశారు. ఈనివేదికలో ప్రత్యేకంగా ఆరు అంశాలపై మారతం విరణ కొరుతూ కేంద్ర జనగణ విభాగం డిప్యూటి డైరెక్టర్ జనరల్ రాష్ట్రానికి లేఖ పంపారని పేర్కొన్నారు. తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం కావాలనే ఈ అంశాన్ని వివాదంలోకి లాగి విభజన రాజకీయాల చిచ్చు రేపిందని తెలిపారు. కేవలం రాయలసీమ ప్రాంతానికి చెందిన బోయ, వాల్మీకులనే ఎస్టీ జాబితాలో చేర్చాలని నివేదించడంతో ప్రాంతాల మధ్య గొడవలు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూశారన్నారు. ఆంధ్రకు, పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో వాల్మీకి, బోయలను ఎస్టీలుగా గుర్తించారన్నారు. బంధుత్వాలు, ఆధారాలతో పాటు సామాజికంగా, ఆర్థికంగా ఒకే విధమైన ప్రమాణాలతో జీవిస్తున్న వారిని ఆ రాష్ట్రం ఎస్టీలుగా గుర్తించగా, మన రాష్ట్రంలో మాత్రం సమస్య పరిష్కారంకాలేదని తెలిపారు. గతంలో ఇలాంటి అనేక వివాదాలు తలెత్తినప్పటికి 2017లో ముఖ్యమంత్రిగా మీరు అందరికి న్యాయం జరగాలనే లక్ష్యంతో ఎస్టీల్లో చేర్చాలనే రాష్ట్ర కేబినెట్ ద్వారా సిఫార్సు చేయించారని గుర్తు చేశారు. అదే అభిప్రాయానికి మన ప్రభుత్వం కట్టుబడిందనే విషయాన్ని గుర్తుచేస్తూ మరో సారి పునరుద్ధరణ నివేదిక కేంద్రానికి పంపాలని అభ్యర్థించారు. రాష్ట్రంలోని వాల్మీకి, బోయలు మీ పై పెట్టుకొన్న నమ్మకాన్ని, విశ్వాసానికి సానుకూల స్పందన ఆశిస్తున్నామని విజ్ఞప్తి చేశారు. కేంద్రం కోరిన ఆరు అంశాలపై త్వరగా సమగ్ర సానుకూల నివేదిక పంపాలని కోరారు. అలాగే ప్రస్తుతం కేంద్రంలో కూటమి ప్రభుత్వంలో మీకున్న పలుకుబడితో తమ సమస్య త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని కోరారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

మంత్రి చొరవతో ధర్మవరం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 3 కోట్ల నిధులు...!

ధర్మవరం,మార్చి18 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో ధర్మవరం మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ. 3 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులను మున్సిపాలిటీ పరిధిలోని అత్యవసర మరియు ప్రధాన అభివృద్ధి పనులకు వినియోగించనున్నారు. ఈ నిధుల ద్వారా నీటి సరఫరా వ్యవస్థ మెరుగుదల, రహదారుల మరమ్మతులు, డ్రెయినేజ్ వ్యవస్థ అభివృద్ధి, వీధిదీపాల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపర్చే పనులను వేగవంతం చేయనున్నారు. పట్టణ ప్రజల బాగోగులు దృష్టిలో ఉంచుకొని, మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులను సమీకరించేందుకు మంత్రి గారు ప్రత్యేకంగా కృషి చేశారు. ధర్మవరం పట్టణ అభివృద్ధికి మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు చేస్తున్న విశేష సేవలకు ధర్మవరం ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి గారి అధ్వర్యంలో పట్టణ అభివృద్ధికి మరిన్ని ప్రాజెక్టులు త్వరలో చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మంత్రి గారు స్పష్టం చేశారు. ధర్మవరం మున్సిపాలిటీకి మంజూరైన ఈ నిధులతో పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు తెలిపారు.

మంత్రి సత్య కుమార్ యాదవ్

ప్రతి స్టేషన్‌లో ఆకాశరామన్న ఫిర్యాదులకు ప్రత్యేక పెట్టె

- ' మీ మాటే ముఖ్యం' పేరుతో ఏఎస్పీ ప్రత్యేక కార్యాచరణ
- ప్రతి స్టేషన్‌లో రెండు రోజుల పాటు ఫిర్యాదుల స్వీకరణ
- బాధితులు నిర్భయంగా ఫిర్యాదులు చేయవచ్చంటున్న ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి

తాడిపత్రి, మార్చి 18, ప్రభాతవార్త:

స్థానిక పోలీసుల నిర్లక్ష్యంతో పరిష్కారానికి నోచుకోని చట్టపరిధిలోని సమస్యలు గానీ, బాధితులుభయంతో పోలీసుల దృష్టికి తీసుకురాలేని ఫిర్యాదులను గాని స్వీకరించడానికి తాడిపత్రి సబ్‌డివిజన్‌లోని ప్రతి స్టేషన్‌లో ఆకాశరామన్న (అనానిమస్) ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేస్తున్నట్లు ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి పేర్కొన్నారు. స్థానిక సబ్ డివిజనల్ పోలీసు అధికారి కార్యాలయంలో విలేకరులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన పలు విషయాలు వెల్లడించారు. రెండు నెలలకు ఒకసారి వంతున సబ్‌డివిజన్ పరిధిలోని ప్రతి పోలీసు స్టేషన్‌లో 'మీ మాటే ముఖ్యం' పేరుతో ప్రజలతో మమేకమవడానికి ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల దృష్టికి వచ్చిన చట్టపరిధిలోని సమస్యలను తన దృష్టికి తీసుకొని రావచ్చని, ఫిర్యాదు దారుడుతమ పేరును రాయకుండా ఆయా స్టేషన్‌లలో ఏర్పాటు చేయనున్న ఆకాశరామన్న ఫిర్యాదుల పెట్టెలో ఫిర్యాదులు వేయవచ్చని ఆయన వివరించారు. సీసీ కెమెరాలు లేనిచోట, స్థానిక పోలీసు పర్యవేక్షణ లేనిచోట ఈ ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.ప్రతి పోలీసు స్టేషన్‌లో రెండు రోజుల పాటు ఫిర్యాదుల స్వీకరణ, పరిశీలన చేపడతామని ఆయన అన్నారు. తాడిపత్రి ప్రాంతంలో విద్యా చైతన్యం బాగుందని, అవగాహన కల్పిస్తే ప్రజలను చట్టవ్యతిరేక కార్యక్రమాలకు, వ్యసనాలకు దూరం చేయవచ్చనే అభిప్రాయంతనలో ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన మీడియా కూడా సామాజిక బాధ్యతను చక్కగా నిర్వర్తించాల్సిన అవసరముందని, ఆ దిశగా అడుగులు వేసే పాత్రికేయులకు మా కార్యాలయం తలుపులు 24 గంటలు తెరిచే ఉంటాయనిఆయన తెలిపారు. మీ మాటే ముఖ్యం పేరుతో నిర్వహించే ప్రత్యేక కార్యాచరణ యాడికి నుంచే ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ నెల 21,22న యాడికిలోనూ, 24,25న పెద్దపప్పూరులోనూ, 26,27న పెద్దవడుగూరులోనూ, 28,29న తాడిపత్రి రూరల్‌లోనూ,ఏప్రిల్ 2, 3న తాడిపత్రి పట్టణంలోనూ ఈ ప్రత్యేక కార్యాచరణను అమలు చేయనున్నట్లు ఆయన వివరించారు. మీడియామిత్రులు సామాజిక బాధ్యతగా తమకు తెలిసిన ఖచ్చితమైన సమాచారాన్ని తనతో పంచుకోవాలని ఆయన కోరారు.



ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి

క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత జట్టు విజయకేతనం

టగ్ ఆఫ్ వార్ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళా ఎమ్మెల్యేలు

అనంతపురం, మార్చి 18, ప్రభాతవార్త బ్యూరో

ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల క్రీడా పోటీల్లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత జట్టు విజయకేతనం ఎగురవేసింది. విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం ప్రత్యేకంగా క్రీడా పోటీలు నిర్వహించారు. బడ్జెట్ సమావేశాల అనంతరం ఈ పోటీలను నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ పోటీల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా టగ్ ఆఫ్ వార్ పోటీ నిర్వహించారు. హోం మంత్రి వర్సెస్ గిరిజన శాఖ మంత్రి బృందం మధ్య పోటీ జరిగింది. టగ్ ఆఫ్ వార్ పోటీలో గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి బృందం విజయం సాధించింది. ఈ బృందంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఉన్నారు. ఆ తర్వాత పురుషుల జట్టు మహిళల జట్టు మధ్య పోటీ జరిగింది. రఘురామకృష్ణం రాజు వర్సెస్ మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యే ల బృందం మధ్య టగ్ ఆఫ్ వార్ పోటీ ఎంత ఉత్కంఠ భరితంగా సాగింది. పురుషుల జట్టులో ఐదు మంది సభ్యులు ఉండగా మహిళల జట్టులో పదిమంది ఉన్నారు. పోటీలో మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేల బృందం ఈ బృందంలో కూడా పరిటాల సునీత ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ క్రీడల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు, మానసిక ఉల్లాసం కూడా ఉంటుందని అభిప్రా యపడ్డారు. నిత్యం రాజకీయాలు, ప్రజా జీవితంలో ఒత్తిడికి గురయ్యే ప్రజాప్రతినిధులకు ఈ పోటీలు నిర్వహించడం ద్వారా వారికి కొంత రిలీఫ్‌గా ఉంటుందని అన్నారు. అంతేకాకుండా నేతల మధ్య ఐక్యతను కూడా పెంచే విధంగా ఈ పోటీలు దోహదపడతాయని సునీత అభిప్రాయపడ్డారు.

టగ్ ఆఫ్ వార్ పోటీలో పాల్గొన్న మహిళా ఎమ్మెల్యేలు

ప్రజా గరుడ సేవలో భక్తులకు దర్శనమిచ్చిన ఖాద్రీశుడు

కదిరి, మార్చి 18 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిక శ్రీమత్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వావమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి స్వామివారు ప్రజాగరుధ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం, తిరవీధులు సందడిగా మారాయి. ఉదయం నుంచే నిత్య పూజ హోమాలు, అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. సంధ్య సమయంలో స్వామివారికి ప్రజా గరుధ అలంకారం గావించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ప్రజా గరుధ సేవలో భక్తులకు దర్శనమిస్తున్న ఖాద్రీశుడు

విద్యుత్ ఒప్పందాలను పున:సమీక్షించాల్సిందే..

- ఆదాని కేసు విషయంలో మంత్రి పయ్యావుల కేశవ్ స్పందించాలి - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

అనంతపురం, మార్చి 18, ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ ఒప్పందాలు రైతులకు నష్టం చేకూర్చే విధంగా ఉండటమే కాకుండా వినియోగదారుడిపైనా భారం మోపే విధంగానున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. సిపిఎం నిర్వహిస్తున్న ప్రజా 2చైతన్య యాత్రలో భాగంగా మంగళవారం నాడు అనంతపురం జిల్లాలో ఆయన పర్యటించారు.తాడిపత్రి ప్రాంతంలోని తలారిచెరువు వద్దనున్న ఎపి జెన్‌కో పవర్ ప్లాంట్‌ను ఉదయం పరిశీలించారు. అనంతరం అనంతపురం నగరంలోని గణేనాయక్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెన్యూబుల్ ఎనర్జీ పేరుతో వేలాది ఎకరాల భూములను ప్రయివేటు సంస్థలకు కట్టబెడుతున్నారని తెలిపారు. ఇందులో రైతుకు భద్రత కల్పించే చర్యలేవి ఉండటం లేదని పేర్కొన్నారు. లీజుకు తీసుకున్న భూములను ఆ సంస్థలు బ్యాంకుల్లో తనఖా పెట్టి ఎగ్గొడి నష్టాన్ని రైతులు భరించే విధంగా ఒప్పందాలున్నాయని తెలిపారు. కౌలు కార్డు ఇచ్చే సమయంలో 11 మాసాలకు మాత్రమే ఇస్తూ యజమానికి భద్రతనిచ్చే ప్రభుత్వం కంపెనీలకు ఇచ్చే విషయంలో మాత్రం ఏకంగా 25 సంవత్సరాలు లీజుకు ఇచ్చేందుకు అంగీకరించడం ఏమిటని ప్రశ్నించారు. అంతేకాకుండా ఎకరం భూమికి నెలకు ఐదారు లక్షల రూపాయలు సంపాదించుకునే కంపెనీలు రైతుకు మాత్రం ఏడాదికి రూ.30 వేలు పరిహారం లీజు ఇస్తామనడం సరైంది కాదని అన్నారు. నెలకు రూ.30 వేలు లీజు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అధిక ధరలకు ఒప్పందాలు చేసుకుని అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలున్న ఆదాని ఒప్పందంపై మంత్రి పయ్యావుల కేశవ్ స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉండగా కోర్టులో కేసు వేసిన ఆయన ఇప్పుడు దీనిపై మౌనంగా ఎందుకున్నారని ప్రశ్నించారు. దీనిపై చర్యలు తీసుకుంటారా లేదా అన్నది ప్రజలకు చెప్పాలని నిలదీశారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల ధరలను పున:సమీక్షించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడున్న ధరలు అధికంగానున్నాయన్నారు. నాలుగైదు సంవతసరాల్లోనే కంపెనీల పెట్టుబడులు తిరిగొచ్చేస్తున్నాయన్నారు. అటు రైతులకు, ఇటు వినియోగదారులపైనా భారాలు మోపే విధంగానున్న ఈ విద్యుత్ ఒప్పందాలను పరిశీలించి ధర తగ్గించి కొనుగోలు చేయాలని సూచించారు. ఈ విద్యుత్ ధరలపై ఈనెల 28వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాలని సిపిఎం తలపెట్టిందని చెప్పారు. ఆదాని సిమెంటు పరిశ్రమ కాలుష్యంపై చర్యలు తీసుకోవాలి తలారిచెరువు వద్దనున్న పెన్నా సిమెంటు పరిశ్రమను ఆదాని టేకోవర్ చేసిన తరువాత కాలుష్యం పెరిగిందని స్థానికులతోపాటు, ఎపి జెన్‌కో అధికారులు చెబుతున్నారని వి.శ్రీనివాసరావు తెలిపారు. సిమెంటు పరిశ్రమ నుంచి వస్తున్న దుమ్ము పక్కనున్న జెన్‌కో సోలార్ పవర్‌లోని సోలార్ ప్యానళ్లపై పడుతోందన్నారు. దీంతో విద్యుత్ ఉత్పత్తి సామర్థం నాలుగైదు శాతం తగ్గుతోందన్నారు. అంతేకాకుండా పక్కనున్న గ్రామాల్లోనూ కాలుష్యం పెరిగిందన్నారు. ఇప్పటికైనా పర్యావరణ శాఖ, సంబంధిత అధికారులు స్పందించి ఆదాని పరిశ్రమ నుంచి వస్తున్న కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఒ.నల్లప్ప .కార్యదర్శి వర్గ సభ్యులు బాలరంగయ్య ,వి.రామిరెడ్డి, నాగేంద్ర కుమార్, ఆర్ . చంద్రశేఖర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ఓపెన్‌స్కూల్ పరీక్షల్లో నిర్లక్ష్యం వహించిన సీఎస్, డీవో సస్పెన్షన్

- పరీక్షల విధులు నుంచి కూడా తొలగింపు - ఉత్తర్వులు జారీ చేసిన డీఈవో ఎం.ప్రసాద్ బాబు
- సీఎస్ ఈశ్వరప్ప నిర్లక్ష్యానికి డీవో మంజునాథ్ కూడా బలి

అనంతపురం న్యూటౌన్, మార్చి 18 ప్రభాతవార్త

ఓపెన్‌స్కూల్ పదో తరగతి ప్రశ్నపత్రం తీసుకెళ్లడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సీఎస్ ఈశ్వరప్ప, డీవో మంజునాథ్‌లను సస్పెన్షన్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 17వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి రెగ్యులర్ పరీక్షలతో పాటు ఏపి ఓపెన్‌స్కూల్ పదో తరగతి పరీక్షలు కూడా ఒకే సారి జరుగునున్నాయి. అందులో భాగంగా ఓపెన్‌స్కూల్ పరీక్షలకు రాయదుర్గంలో నాలుగు సెంటర్లు ఏర్పాటు చేశారు. ఒక సెంటర్‌కు చీఫ్ సూపరింటెండెంట్ (సీఎస్)గా గుమ్మగట్ట మండలం నేత్రపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఈశ్వరప్ప, డిపార్టుమెంటల్ ఆఫీసర్ (డీవో)గా రాయదుర్గం మండలం 74-ఉడేగోళం జెడ్పీహెచ్ఎస్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మంజూనాథ్‌ను నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను ఉదయం 8ః30 గంటలకు సీఎస్, డీవో, పోలీసు కలిసి సంబంధిత పోలీసు స్టేషన్‌లో తీసుకొని సెంటర్‌కు తీసుకువెళ్లాలని ప్రభుత్వ నిబంధన వుంది. కానీ డీవో ప్రశ్నపత్రం తీసుకెళ్లాడానికి వెళ్లామని సీఎస్‌కు ఫోన్ చేస్తే ఆయన...నువ్వు సెంటర్‌కు వెళ్ళు, నేను పోలీసుఎ స్టేషన్‌కు వెళ్లి తీసుకువస్తానని చెప్పి ఉదయం 8ః30 గంటలకు పోలీసు స్టేషన్‌కు వెళ్లి ప్రశ్నపత్రం (హిందీ) కవర్ తీసుకొని తన బైకు సైడు బ్యాగులో పెట్టికొని అక్కడ నుండి 8ః40 గంటలకే సెంటర్‌కు బయలుదేరినట్లు అక్కడ సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. అయితే సీఎస్ సెంటర్‌కు వెళ్లి తన బైకు సైడు బ్యాగులో చూడగా అందులో ప్రశ్నపత్రం కవర్ కనిపించలేదు. అప్పుడు విషయాన్ని డీవో, బందోబస్తులో ఉన్న పోలీసులకు చెప్పడంతో అందరు కలిసి చుట్టు ప్రక్కల వెతికినా కనిపించలేదు. అప్పుడు పరీక్ష సమయం దగ్గర పడటంతో జరిగిన విషయాన్ని సీఎస్, డీవో జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు వారిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థి నష్టపోకూడదనే మంచి ఉద్దేశ్యంతో పక్కన సెంటర్‌లో పరీక్షలు రాయడానికి విద్యార్థులు రాలేదని తెలుసుకొని అక్కడి నుంచి ఒక ప్రశ్నపత్రం తెప్పించుకొని పరీక్ష రాయడానికి వచ్చిన ఒక విద్యార్థికి పరీక్ష పెట్టాలని చెప్పడంతో సీఎస్, డీవో ఆ విధంగానే చేశారు. పరీక్ష ముగిసినప్పటికీ కూడా ఆ సీఎస్ ఆ ప్రశ్నపత్రం కవర్ ఎక్కడ పడింతో గ్రహించలేదు. నా బైకు అనుకొని నా బైకు మాదిగానే ఉన్న మరొక బైకులో కవర్ పెట్టినట్లు గుర్తుకు వచ్చినట్లు చెప్పడంతో అప్పుడు అందరు పోలీసు స్టేషన్‌కు వెళ్లి అక్కడ ఉన్న బైకులలో చూడటం జరిగింది. అయినా కూడా వాటి ఆచూకీ కనిపించలేదు. అయితే పోలీసుస్టేషన్ నుంచి సెంటర్‌కు వెళ్లే మార్గంలో ఉన్న స్పీడు బ్రేక్ ఎక్కినప్పుడు బ్యాగులోని ప్రశ్నపత్రం కవర్ కింద పడిపోయింది. ఆ కవర్‌ను అక్కడే ఉన్న టీ కొట్టు వాళ్లు తీసుకొని ఓపెన్ చేయకుండా అలాగే పెట్టుకున్నారు. అప్పుడు అక్కడ సీఎస్, డీవో, పోలీసులు వెతుకుతుండగా ఆ టీ కొట్టు వాళ్లు ఆ కవర్‌ను ఇవ్వడం జరిగింది. అలా ప్రశ్నపత్రం కవర్ మధ్యాహ్నం 3 గంటలు దొరికిందని సమాచారం. అప్పటికే ఈ విషయం డీఈవో, ఆర్జేడీ, ఓపెన్‌స్కూల్ డైరెక్టర్, కమిషనర్, జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఈవో హుటహుటన రాయదుర్గంకు చేరుకొని ఘటనపై విచారణ చేశారు. సెంటర్‌తో పాటు పోలీసు స్టేషన్‌లో కూడా విచారణ చేశారు. రాత్రి 10 గంటల వరకు విచారణ చేసి ఇందులో పూర్తిగా సీఎస్‌దే నిర్లక్ష్యం అని నిర్ధారించి ఉన్నతాధికారులకు నివేదికను పంపించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఎస్‌తో పాటు డీవోను మొదట పరీక్షల విధుల నుండి తొలగించారు. అలాగే సస్పెన్షన్ చేస్తూ డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసు పెట్టాలని నిర్ణయించి తర్వాత ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్లు సమాచారం. ఆ సీఎస్ నిర్లక్ష్యానికి పరీక్షల విధులకు తాను రానని చెప్పినప్పటికీ బలవంతంగా డీవోగా ఆర్డర్ ఇవ్వడంతో మొదటి సారి పరీక్షల విధులకు హాజరైన మొదటి రోజే డీవో కూడా సస్పెన్షన్‌కు గురికావడం విద్యాశాఖలో తీవ్ర చర్చజరుగుతోంది. ఇక నుంచి పరీక్షల విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన, చిన్న ఘటనలకు కూడా తావులేకుండా ప్రతి ఒక్కరు తమ విధులను జాగ్రత్తగా నిర్వహించేలా గట్టి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు డీఈవోను ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరీక్షల విధులు నిర్వహిస్తున్న అందరికీ డీఈవో గట్టిగా ఆదేశాలు జారీ చేశారు.

వినియోగదారులకి అందుబాటులో ఉచిత ఇసుక

- సరిహద్దు ప్రాంతాల్లో పటిష్ట నిఘా - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి (కలెక్టరేట్), మార్చి 18, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పారదర్శకంగా ఉచిత ఇసుక సరఫరాను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో ఉచిత ఇసుక అమలపై డి ఎల్ ఎస్ సి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా గనులు శాఖ అధికారి పెద్దిరెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూవినియోగదారులకి నాణ్యమైన ఇసుకను సరఫరా చేయాలని అందుకు పూర్తి బాధ్యత మైనింగ్ శాఖ అధికారులు బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ప్రవాహాలకు ఆనుకుని ఉన్న గ్రామాల పరిధిలోని వ్యక్తిగత ఉపయోగం లేదా సమూహ పనుల కోసం వినియోగదారులచే ఇసుకను తీసుకొన వచ్చును. వివిధ దినపత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలకు అదే రోజు రిజాండర్ సమర్పించాలని మైనింగ్ అధికారులను ఆదేశించారు ఇసుక డంపింగ్ యార్డులు క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆర్డిఓ లను ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఆర్డీవోల పర్యవేక్షణలో ఇసుకపై సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని తెలిపారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు నివేదికలు, జాయింట్ కలెక్టర్ కు అందజేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఇసుక డంపింగ్ యార్డ్ నందు కచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. కెమెరాలను పర్యవేక్షించడానికి ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిని నియమించాలని తెలిపారు రిజిస్ట్రేషన్, బ్యానర్, జీపీఎస్ లేకుండా ఇసుకను రవాణా చేసే ఏ వాహనంనైనా బ్లాక్ లిస్ట్ లో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వ, బ్లాక్ మార్కెటింగ్ పై రోజువారీగా కేసులు రిజిస్టర్ చేయడం జరుగుతోందన్నారు. ఎన్ఫోర్స్మెంట్ మరింత బలోపేతం చేస్తామన్నారు. మండల స్థాయిలో ఎస్ఐఓ, తహసీల్దార్ లు సమన్వయంతో పని చేయడం జరుగుతోందని, జిల్లాస్థాయిలో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డయల్ 100, 102కి ఫోన్ చేసి ఎక్కడైనా అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతుంటే ఫిర్యాదులు చేయవచ్చని, ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం ఆర్డీవో మహేష్, జల వనరుల శాఖ అధికారి , పర్యావరణ అధికారి, మైనింగ్ అధికారులు, పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

కాపు కుయుక్త రాజకీయాలకు మనస్థైర్యం కోల్పోవద్దు - మెట్టు

డి.హీరేహాళ్, మార్చి 18 ప్రభాతవార్త:

కాపు కుయుక్త రాజకీయాలకు పాల్పడుతున్నారని, వైసిపి నాయకులు, కార్యకర్తలు మనస్థైర్యం కోల్పోరాదని రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంకు చెందిన వైసిపి నాయకుడు హనుమంతరెడ్డి ఆహ్వానం మేరకు గ్రామ దేవత కుంటు మారెమ్మ పూజల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. పూజల అనంతరం మెట్టు ఈ పూజలకు హాజరైన వైకాపా నాయకులు, కార్యకర్తలతో పలు విషయాలపై చర్చలు జరుపుతూ మాజీ ఎమ్మెల్యే, బిజేపి నాయకుడు కాపు రామచంద్రారెడ్డి మాధ్యమాల ద్వారా చేస్తున్న నిరాధారమైన సమాచారాన్ని నమ్మి ఆందోళనకు గురి కావద్దని, తికమక చెందరాదని, ఈ విషయం మన పార్టీ అధిష్టానం సూచనలు చేసిందని ఆయన ఈ సందర్భంగా వారికి తెలిపారు.

వైకాపా నాయకులతో మాట్లాడుతున్న వైసిపి నియోజకవర్గ బాధ్యులు మెట్టు.

కాపు రీఎంట్రీ ఓ పెద్ద అబద్ధం : కాపు రామచంద్రారెడ్డి వైసిపిలోకి రీఎంట్రి అది ఓ పెద్ద అబద్ధమని వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి, వైసిపి నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి తేల్చిచెప్పారు. కాపు పెయిడ్ ఆర్టికల్స్ ఇస్తూ నాయకులను, కార్యకర్తలను ఆయోమయానికి గురిచేస్తున్నారని, మీరు అదరాల్సిన, బెదరాల్సిన పనిలేదని అధిష్టానం సూచించిందని, మీరు ఉద్రిక్తతకు, మనోభావానికి గురికావాల్సిన అవసరం లేదని నిర్భయంగా ఉండాలని అధిష్టానం భరోసా ఇచ్చిందని మెట్టు వారికి చెప్పారు. రాయదుర్గంలో వచ్చే ఎన్నికల్లో కూడా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తననే నియమించనున్నట్లు అధిష్టానం హామీ ఇచ్చిందని సాక్షిపత్రిక, సాక్షి చానల్‌లో వచ్చిన సమాచారాన్ని మాత్రమే మీరు పరిగణలోకి తీసుకొని నమ్మాలని మెట్టు వారి నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. వైసిపిలో కొనసాగిన డి.హీరేహాళ్, రాయదుర్గం పట్టణంలో ఎనిమిది మందిని క్రమశిక్షణ రాహిత్యం, బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తున్నందు వల్ల పార్టీ అధిష్టానం సస్పెండ్ చేసిందని వారి విషయంలో మనం సంయమనం పాటిస్తూ జాగ్రత్తగా వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మెట్టు తెలిపారు. రాయదుర్గం వైసీపీ సమన్వయకర్తగా నేనఉ అధిష్టానం వద్ద కాపు రామచంద్రారెడ్డి ఉసెత్తలేదని ఆదే సమయంలో ఆయన అనుచరుల విషయంగాని తాను ఎలాంటి సమాచారం అధిష్టానానికి ఇవ్వలేదని, వారి వద్ద ఉన్న సమాచారం మేరకు వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. మనమందరం కలిసికట్టుగా పనిచేస్తూ పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు సాగాలని పార్టీ అధిష్టానం సూచించిందని అధిష్టానం సూచించిన సమాచారం మీకు తెలలియపరుస్తున్నానని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మనమందరం ముందుకు సాగుదామని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు తొండే వెంకటేశులు, యూత్ వింగ్ అధ్యక్షుడు హెచ్‌కే హనుమంతరెడ్డి, సర్పంచు సుదర్శన్‌రెడ్డి, ఎంపిటిసి శివలింగప్ప, నాయకులు జగదీష్, అంజిరెడ్డి, సందీప్‌గౌడు, భోజరాజు నాయక్, మంజు, చిత్రయ్య, సింగాడి మంజునాథ్, వన్నూరుస్వామి, మాజీ ఎంపిటిసి సొమన్న, బొమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపచారకుంట దురాక్రమణ చేయడానికి ప్రయత్నించడం హేయమైన చర్య.

రాయదుర్గం, మార్చి 18 ప్రభాతవార్త:

అధికారులకు వినతిపత్రం అందిస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు.

పట్టణంలోని అత్యంత పురాతన దేవాయాలైన శ్రీ జంబుకేశ్వరస్వామి మరియు శ్రీ ప్రసన్న వెంకటేశన్వరస్వామి దేవాల యాలకు పూజా కైంకార్యాల నిమిత్తం పూర్వం ఏర్పాటు చేసు కున్న ఉపచార కుంట (ఉపచరిత)అనే కోనేరును ఇటీవల కొంతమంది దురాక్రమణ చేయడానికి ప్రయత్నించడం హేయమైన చర్య అని విశ్వహిం దూపరిషత్ అధ్యక్షులు దేవరెడ్డిపల్లి రాజేష్, ప్రధాన కార్యదర్శి మద్దిలేటి సత్యనారాయణ తదితరులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉపచారకుంట దురాక్రమణను అడ్డుకోవాలని వారు సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండు దేవాలయాల పూజా ఉపచారాలు(కైంకర్యాలు) కోసం ఈ కోనేరును పూర్వం వినియోగించేవారని, దీనిని ఉపచార కుంట అని, కాలక్రమేణ దీనిని ఉపచరి త కుంట అని పిలవబడుతోందన్నారు. అయితే కాలక్రమంలో ప్రభుత్వ మరియు దేవాదాయ శాఖ నిర్లక్ష్యం వల్ల కుంటలో పూడిక తీయలేక పోవ డం, కోనేరును శుభ్రపరిచేందుకు శ్రద్ధ తీసుకోకపోవడం తదితర కారణాలతో ఈ కుంట శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఈ రెండు దేవాలయాలకు ఎంత ప్రాధాన్యత ఉన్నదో అంతే ప్రాధాన్యత ఈ ఉపచరిత కుంటకు ఉన్నదని ప్రజల ప్రగాఢ విశ్వాసమన్నారు. అంతే కాకుండా ఇటీవల ప్రసన్న వెంకటరమణస్వామి దేవాలయ అభివృద్ధి పనుల నిమిత్తం మంజూరైన సుమారు రెండు కోట్లు నిధులతో ఈ ఉపచరిత కుంట అభివృద్ధి కూడా ఉన్నదని, ఈ ఉపచరిత కుంటను కొంతమంది ఆక్రమణదారులు తమ స్వార్థ ప్రయోజనాలకోసం కబ్జా చేసేందుకు ప్రయత్నించడం దుర్మార్గమని విశ్వహిం దూ పరిషత్ ఖండిస్తుందన్నారు. దేవాదాయశాఖ అధికారులు ఈ విషయమై స్పందించి హిందువుల భక్తివిశ్వాసాలతో ముడిపడిన స్థలమును ఆక్రమణలకు గురికాకుండా అడ్డుకొని వీలైనంత త్వరగా మంజూరైన నిధులతో ఉపచరిత కుంటను అభివృద్ధి చేయాలని, అలాగే ఆక్రమణకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలకు ప్రతిపాదించాలని స్థానిక ఈఓని విశ్వహిందూ పరిషత్ విన్నవించుకోవడం జరిగిందన్నారు. ఇటీవల ఈ దురాక్రమణ విషయమై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాయదుర్గం తహసీల్దార్ నాగరాజుకి, జిల్లాకలెక్టర్ వినోద్‌కుమార్‌కి, జిల్లామరియుజోనల్ ఎండోమెంట్ అధికారులను కూడా కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ కోశాధికారి మాదుగొండే మల్లికార్జున, బజరంగ్‌దల్ కన్వీనర్ తట్టే నాగేష్, ఉపాధ్యక్షులు వగ్గా ఆంజినేయులు మరియు అర్చక పురోహిత్ ప్రముఖ్ పూజారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రిని కలసిన టిడిపి యువ నాయకుడు

కళ్యాణదుర్గం రూరల్ మార్చి 18 ప్రభాతవార్త

రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రులను కలిసి రైతుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి వివరిస్తున్న ఏం అనిల్ చౌదరి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలోని సచివాలయంలో, మంగళవారం రోజున రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రివర్లను అనగాని సత్య ప్రసాద్ ను తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఏం కొండాపురం అనిల్ చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి రైతుల సమస్యలపై చర్చించారు. శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు రెవెన్యూ శాఖామాత్యులకు డీపట్టా భూముల మ్యుటేషన్‌కు సంబంధించిన వివిధ సమస్యలు వివరించడంతో పాటు, పది ఎకరాల భూమి కలిగిన రైతులకు రేషన్ కార్డుల అర్హత కల్పించాల్సిన అవసరం గురించి విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి గ రైతుల సమస్యలను గంభీరంగా పరిశీలించి, సానుకూలంగాస్పందించారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలియజేశారు. ఈ భేటీలో పలువురు తెలుగు యువత నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అధిక పని ఒత్తిడి...ఉప శమనం కోసం వినతి

కనేకల్లు, మార్చి 18 ప్రభాతవార్త:

ఎంపిడివోకి వినతిపత్రం ఇస్తున్న పంచాయితీ అధికారులు

అధిక పని ఒత్తిడితో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మాకు ఉపసమనం కల్పించాలనని పంచాయితీ అధికారులు మంగళవారం ఎంపిడివోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పచాయితీ అధికారులు, కార్యదర్శులు మాట్లాడుతూ అధిక పని ఒత్తిడితో మానసిక వేదనకు గురై రోగాల బారిన పడుతున్నామని మాకు పని ఒత్తిడి తగ్గించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎస్‌విజిఎంలో ఘనంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం.

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 18 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.జయరామరెడ్డి.

పట్టణంలోని ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.జయరామరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం, వినియోగదారుల హక్కులు మరియు రక్షణను సమర్థించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుందన్నారు. ఈ సంవత్సరం ముఖ్యమైన తీమ్ న్యాయమైన మార్పు ద్వారా స్థిరమైన జీవనశైలికి అనే అంశాన్ని ఎంపిక చేశారు. 2025ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం యొక్క తీమ్ స్థిరమైన జీవనశైలికి న్యాయమైన పరివర్తన అని, ఈ తీమ్ స్థిరమైన మరియు ఆరోగ్యకరమైన ఎంపికలను అందరికి అందుబాటులో మరియు సరసమైనదిగా మార్చవలసిన అవసరాన్ని నొక్కి చెబుతుందని తెలిపారు. తదనంతరం విద్యార్థులకు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంపై క్విజ్‌ను కండక్ట్ చేశారు. ఇందులో మొదటి బహుమతిని 2వ బీకాంకు చెందిన జి.బాబు, ద్వితీయ బహుమతి 2బిఏకు చెందిన వి.నవీన్‌కుమార్‌కు, తృతీయ బహుమతి 2బిఏకు చెందిన డి.భారతీష్ బహుమతులను కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బుక్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేషయ్య, క్విజ్‌కోఆర్డినేటర్ కుమారీ మౌనిక, ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ కె.శ్రీధర్, జోష్ణ, కామర్స్ అధ్యాపకులు రాధాకృష్ణ, గురుమోహన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశ్నపత్రాల గల్లంతుపై జిల్లా విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలి... సిపిఎం

రాయదుర్గం, మార్చి 18 ప్రభాతవార్త:

సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బి. మల్లికార్జున

సోమవారం పదవి తరగతి పరీక్షలు మొదటి రోజే పట్టణంలో ఓపెన్‌స్కూల్ ప్రశ్నపత్రాలు గల్లంతు కావడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపించి ప్రశ్నపత్రాల గల్లంతుకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వారిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బి.మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంఘటన పూర్తిగా విద్యాశాఖ అధికారుల వైఫల్యమేనని పేర్కొన్నారు. ప్రశ్నపత్రాల గల్లంతుకు కారకులైన వారిని కేవలం సస్పెండ్ చేయడమే కాదని, తక్షణమే వారిని పూర్తిగా ఉద్యోగంలో నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఉదయం పోగొట్టుకుపోయిన పశ్నపత్రం సాయంత్రం దొరకడంపై సిపిఎం పార్టీ పలు అనుమానాలను వ్యక్తం చేస్తోందని, దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పష్టమైన విచారణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ప్రశ్నపత్రాల గల్లంతుకు మండల విద్యాశాఖ అధికారులు సైతం పూర్తి బాధ్యత వహించాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. కావున జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ ప్రశ్నపత్రాల గల్లంతుపై సమగ్రమైన విచారణ చేపట్టాలని, అదే విధంగా విధి నిర్వహణలో అలసత్వం వహించిన విద్యాశాఖ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.

గ్రామ దేవత గుడి నిర్మాణం కోసం 30 వేల విరాళం

బ్రహ్మసముద్రం మార్చి 18 ప్రభాతవార్త

30 వేల విరాళం అందిస్తున్న దృశ్యం

మండలంలోని కొండాపురం గ్రామ దేవత గుడి నిర్మాణం కోసం 30000 వేల రూపాయలు విరాళం అందించిన వైసిపి నాయకులు సుగేపల్లి ఈశ్వర్ రెడ్డి బ్రహ్మసముద్రం మండలం ఎస్ కొండాపురం గ్రామంలో నూతనంగా మారెమ్మ దేవత గుడి నిర్మాణం కోసం బ్రహ్మసముద్రం మండలం సూగేపల్లి కోఆప్షన్ మెంబర్ వైసీపీ నాయకులు ఈశ్వర్ రెడ్డి కొండాపురం గ్రామ పెద్దలు వైసిపి యూత్ రాముకి 30000 వేల రూపాయలు నగదును అందజేశారు. ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవత గుడి నిర్మాణం కోసం డబ్బును ఉపయోగించుకోవాలని అన్నారు కొండాపురం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

రైతు పొలంలో చెట్లు దగ్ధం

కంబదూరు, మార్చి 18 , ప్రభాతవార్త

కంబదూరు మండలం కేంద్రం భీములకుంట రోడ్డు సమీపంలోనీ తలారి ఎర్రి స్వామి అనే రైతుకు సంబంధించిన పొలంలో వందకు పైగా చింత చెట్లు, యాభై మామిడి చెట్లు మంగళవారం అగ్నికి ఆహుతి అయ్యాయి .ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో చెట్టు పూర్తిగా దగ్ధం అయ్యాయని రైతు వాపోయారు. కావున అధికారులు స్పందించి జరిగిన నష్టాన్ని అంచనా వెయ్యాలని కోరారు.

వైసీపీ నేత వేణురెడ్డి పై కేసులు నమోదు

హిందూపురం మార్చి 18 ప్రభాతవార్త

రెచ్చగొట్టే వ్యాఖ్యలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి చేశారని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అదే రోజు రాత్రి రెండు కేసులు నమోదయ్యాయి. జంగాలపల్లి లో నాలుగు రోజుల కిందట వైసీపీ వర్గీయులపై టీడీపీ కార్యకర్తలు దాడి చేసిన సంఘటన క్రమంలో వేణురెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ మున్సిపల్ చైర్మన్ రమేష్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు డిఎస్పీ మహేష్ కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. డి.ఎస్.పి. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే భారత న్యాయ సంహిత చట్టం 153 ఎ, 505 కింద కేసులు నమోదు చేసినట్లు హిందూపురం అప్గ్రేడ్ ఎస్.ఐ. ముని ప్రతాప్ ప్రభాతవార్తకు తెలిపారు.

తూముకుంటలో గ్రామసభ

గ్రామ సభలో మాట్లాడుతున్న ఇన్చార్జ్ ఎంపీడీవో శివకుమార్

హిందూపురం టౌన్ మార్చి 18 ప్రభాతవార్త

హిందూపురం రూరల్ తూముకుంట పంచాయతీలో మంగళవారం రీసర్వే పై గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ రీ సర్వే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో త్వరగా పూర్తిచేయాలని అన్నారు బ్రిటిష్ కాలంలో జరిగిన సర్వే అనంతరం మళ్లీ ఇప్పుడు జరుగుతోందని దీని ద్వారా హక్కుదారులకు సమస్యలను తొలగించడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా రీ సర్వే స్వామిత్వ పై రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నేరుగా ఐవిఆర్ఎస్ కాల్ చేయడం జరుగుతుందని ప్రజలు అపోహలు వీడి సందేహాలు ఉంటే ఐవిఆర్ఎస్ కాల్ ద్వారా వివరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప, సర్పంచ్ రత్నమ్మ, మండల సర్వేయర్, వీఆర్వోలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోండి

హిందూపురం టౌన్ మార్చి 18 ప్రభాతవార్త

సర్టిఫికెట్లు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్

వ్యాపార అభివృద్ధి శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పరచుకోవాలని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ అన్నారు మంగళవారం మెప్మా, ఎన్, ఎస్,డి,సి సంయుక్తంగా యువతి యువకులకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ రమేష్ మాట్లాడుతూ అభివృద్ధి శిక్షణ కార్యక్రమంలో ఐదు రోజులు పాటు సభ్యులకు బ్యూటిషన్, విద్యుత్, ప్లంబింగ్, వడ్రంగి, గృహ పరికరాల మరమ్మతులపై శిక్షణ ఇచ్చి నైపుణ్యవంతురుగా తీర్చిదిద్దడం జరుగుతుందని అంతేకాకుండా నైపుణ్యంతో నివాసం ఉంటున్న ఊరిలోనే సేవలు అందించి ఆదాయాన్ని పొందడానికి ఇదొక మంచి అవకాశం అని తెలిపారు అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వారికి మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో డిఎంసి గంగులయ్య, కంప్యూటర్స్ సెంటర్ ఇన్చార్జ్ హరిచరణ్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్‌రీడర్స్ ఉద్యోగ భద్రత కల్పించండి

కళ్యాణదుర్గం రూరల్ మార్చి 18 ప్రభాతవార్త

డిఈకి వినతి పత్రం అందజేస్తున్న మీటర్ రీడర్స్ సిబ్బంది

మీటర్ రీడర్స్ కి ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఈ రోజు 18 తెదిన కళ్యాణదుర్గం డీ.ఈ కి వినతి పత్రం సమర్పించి అనంతరం ఆఫీస్ దగ్గర ధర్నా కార్యక్రమం లో భాగంగా మాట్లాడుతూ రీఛార్జి మీటర్లు వస్తున్న తరుణంలో మీటర్ రీడర్స్ కి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ. అదేవిధంగా మీటర్ రీడర్స్ మాట్లాడుతూ మినిట్స్ కాపీని సియండి ఇచ్చినటువంటి ఎస్క్రో అకౌంట్ ద్వారా మీటర్ రీడర్స్ కి జితాలు ఇవ్వాలని క్రింది స్థాయి అధికారులకు లేటర్ పంపారు యస్ ఈ కాంట్రాక్టర్లలకు ఎస్క్రో అకౌంట్ ఓపెన్ చేయాలని చెప్పి సంవత్సరం అవుతున్నా ఓపెన్ చేయకుండా మీటర్ రీడర్స్ ఇబ్బందులు గురి చేస్తున్నారు అని ఇదే విధంగా కొనసాగితే మీటర్ రీడర్స్ అందరూ కలిసి రాబోయే కాలంలో ధర్నాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్స్ అందరూ పాల్గొనడం జరిగింది.

మున్సిపల్ కార్యాలయంలో దాహం దాహం...

బర్త్ సర్టిఫికెట్ కోసం దూరప్రాంతాల నుండి తరలివస్తున్న ప్రజలు...

ఇక్కడ నీళ్లు దొరకవు ఇంటి నుండి తెచ్చుకోవాల్సిందే....

పన్నుల మీద ఉన్న శ్రద్ధ సౌకర్యాలు మీద లేదు...

ఎవరు గోడు పట్టని కమిషనర్ తీరే సపరేటు....

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 18 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం మున్సిపల్ కార్యాలయంలో ఆవరణంలో గానీ నీళ్లు లేక నీళ్లు ఉన్నచోటకు పరిగెత్తుతున్నారు. ఎండలు మండిపోతున్నాయి, దాహం తీర్చుకోవడానికి దొరికే చోటుకు పరిగెడుతున్నారు. మున్సిపాలిటి ఆఫీస్‌లో గాని ఆఫీస్ బయట గాని మంచి నీళ్లు దొరకవు ఆఫీసు వారుకు మున్సిపాలిటి కార్మికులు మంచి నీళ్ల కోసం ఆరా తీసిన ఎక్కడ కనపడవు చేసేదిలేక రోడ్డు పైకి వచ్చి దాహం తీర్చుకుంటూ వెళుతున్నారు. పారిశుద్ధ కార్మికులు పనులు ముగించుకొని మున్సిపల్ కార్యాలయం దగ్గర మంచినీళ్ల కోసం వెతుకుతూ ఉంటారు. ఎప్పుడు రద్దుగా ఉండే మున్సిపల్ కార్యాలయం దగ్గర రోజు వివిధ పనుల నిమిత్తం కోసం దూర ప్రాంతాల నుండి బాలింతలు, పసిపిల్లలు, మహిళలు వచ్చిన వాళ్లకు నీళ్లు సౌకర్యం లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించఉకునే నాథుడే కరువయ్యారు. మున్సిపాలిటి అధికారులు వసూలు చేసే పన్నులు మీద ఉన్న శ్రద్ధ ప్రజలకు కనీస సౌకర్యాలపై శ్రద్ధ చూపలేక పోతున్నారు. ఈక్కడ పనిచేసే అధికారకే దిక్కులేదు ప్రజలను ఏమి పట్టించుకుంటారని ప్రజలు వాపోతున్నారు. కళ్యాణదుర్గం కమీషనర్ ఉన్నా ఒక్కటే లేకున్నా ఒకటేనని, ఏం చెప్పినా ఫిర్యాదులు అందినా బాధ్యతతో భాధ్యతగా వ్యవహరించడం లేదని, పట్టుంచుకోవడం లేదని, అసలు బాధ్యత లేదని వస్తూ పోతూ ఉంటాడని ప్రజలు అంటున్నారు. కమీషనర్‌కి మాత్రమే సౌకర్యాలు ఉంటే చాలు మిగతా సిబ్బందికి గాని, ప్రజలకు గాని ఉంటే ఏమీ లేకుంటే అనే రీతిలో ఉన్నాడని, నేను మొన్నార్కినీ నన్ను ఎవరూ ఏమీ చేయలేరులే అనే రీతిలో కమీషనర్ వ్యవహార తీరు ఉందని పలువురు చెర్చించుకుంటున్నారు. ఈ కమిషనర్ బాధ్యతలేని కమీషర్‌గా చుట్టూ పుచూపుగా వస్తూ పోతూ ఉంటాడని, జీతం కోసమే పనిచేస్తున్నాడే తప్పా ప్రజల కోసం లేదని పట్టణ ప్రజలు బావిస్తున్నారు. ఈ కమీషనర్ హోదా తనం జిల్లా కలెక్టర్ స్థాయిలో చూపిస్తున్నాడని, ఈ కమీషనర్ తీరే సపరేట్ అన్నారు.

స్పీకర్ లెవెస్ టీంలో క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 18 ప్రభాతవార్త:

క్రీడా మైదానంలో క్రికెట్‌ను తిలకిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని

శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు కలిపి శాప్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోటీల్లో స్పీకర్ లెవెస్ వర్షస్ సీఎం లెవెస్ జట్ల మధ్య జరిగిన పోటీల్లో స్పీకర్ లెవెస్ జట్టులో కళానయణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పాల్గొని క్రికెట్ ఆడారు.

కుంటు మారెమ్మ అమ్మవారి మొక్కుబడి కార్యక్రమంలో కాపు రామచంద్రారెడ్డి.

డి.హీరేహాళ్, మార్చి 18 ప్రభాతవార్త:

అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే, బిజేపి నాయకుడు కాపు రామచంద్రారెడ్డి.

మండల పరిధిలోని మడేనహాళ్లి గ్రామంలోని జాతీయ రహదారి దగ్గర ఉన్న కుంటు మారెమ్మ అమ్మవారికి మొక్కబడి కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే, బిజేపి నాయకుడు కాపు రామచంద్రారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. డి.హీరేహాళ్ గ్రామానికి చెందిన హనుమంతరెడ్డి ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన విందు భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయాన్నే గంగపూజ, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, ఆకుపూజ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం తదితర పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాపు అభిమానులు ఎం. బోయ వన్నూరుస్వామి, గ్రామ సర్పంచ్లు శ్రీనివాస్‌రెడ్డి, ఓబుళాపురం మల్లికార్జున, పెద్ద ఆంజినేయ, నాయకులు గొల్ల సురేష్, వెంకటేష్‌రెడ్డి, ఖాసీంపీరా, పూజారి రామన్న, హనుమంతరెడ్డి, తిమ్మారెడ్డి, ఇమ్రాన్, గవిసిద్ద తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని అక్రమ లేఅవుట్‌లలో ఇంటి ప్లాట్లు కొని మోసపోవద్దు

- అక్రమ కట్టడాలను కూల్చి వేసేందుకు వెనుకాడేది లేదు

- అన్ని అనుమతులు స్థానికంగానే ఆన్లైన్లో లభ్యం

- కళ్యాణదుర్గం మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్

కళ్యాణదుర్గం, మార్చి 18 ప్రభాతవార్త

విలేకరులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్

కళ్యాణదుర్గం మునిసిపాలిటీ పరిధిలో అక్రమ లేఅవుట్లలో ప్రజలందరూ ఇంటి స్థలాలు కొనుగోలు చేయవద్దని ఒకవేళ తక్కువ ధరకు దొరుకుతున్నాయని ఇంటి ప్లాట్లు కొంటే వాటికి మున్సిపాలిటీ అనుమతులు ఇవ్వడానికి వీలు కాదని కళ్యాణదుర్గం మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ తెలిపారు. మంగళవారం తన ఛాంబర్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్యాణదుర్గం మున్సిపాలిటీలో 73 లేఅవుట్ లో ఉన్నాయని వీటిలో 7 లేఔట్లకు మాత్రమే అనుమతులు ఉన్నాయని తెలిపారు. మరో 12 లేఔట్ లో ఎల్ ఆర్ ఎస్ అను

బేడ బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చడం పట్ల హర్షం

అనంతపురం న్యూటౌన్, మార్చి 18 ప్రభాతవార్త

బేడ బుడగజంగాల కులస్తులను ఎస్సీ జాబితాలోకి తిరిగి చేరుస్తూ ఆంధ్రప్రదేశ్ కేబినెట్ తీర్మానం చేయడం పట్ల బేడ బుడగ జంగాల సంఘం జిల్లా అధ్యక్షుడు శిరిశాల అంజి ఆధ్వర్యంలో ఎమ్మార్పిఎస్, ఎంఎస్పి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అనంతపురంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యకర్తలకు స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా భారతప్రధాని నరేంద్రమోడీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. నిన్నటి రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఎస్సీలలో సామాజిక అసమానతలను తొలగించడానికి ఎస్సీ వర్గీకరణ చేస్తున్న సిఎం నారాచంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో బేడ బుడగ జంగాలను ఎస్సీ ఏ జాబితాలో చేరుస్తూ తీర్మానిం చడంతోపాటు జాతీయ ఎస్సీ కమిషన్ అభిప్రా యం తీసుకోవ డానికి బిల్లును ఢిల్లీకి పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఎఫ్ జాతీ య అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారు కది రప్ప మాదిగ, జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్ నాథ్, బేడ బుడగ జంగాల నేత శిరిశాల అంజి, జిల్లా అధ్యక్షులు మన్నె పాకుల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్, బుడగ జంగాల నేతలు శిరిశాల మల్లి, రాంబాబు, రమేష్, రమణ, దస్తగిరి, సురేష్, శీనా, ఎంఆర్పి ఎస్ నేత శింగనమల ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

హర్షం వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పిఎస్, ఎంఎస్పి తదితర సంఘాల నేతలు

మాతృ మరియు శిశు మరణాలు అరికట్టాలి - డిఎం.అండ్ హెచ్ ఓ డా.ఈ బి .దేవి

అనంతపురం వైద్యం మార్చి 18 ప్రభాతవార్త

మ్తాతృ మరియు శిశు మరణాలు అరికట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి దేవి అదేశించారు. డిఎం అంటే హెచ్ ఓ కార్యాల యంలో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడు తూ మాతృమరణాలు శిశుమరణాలు నివారించాలని, శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బం దులు ఎదురైనాయి మరణానికి గల కారణాలు తెలుసుకొని మరో సారి అలాంటికారణం తో మర ణం జరగకుండా డాక్టర్స్ , సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుండా చూడాలని ఆదేసించారు ,ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు పేరు నమెదు చేసి,ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు.ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. రక్త హీనత వున్నా ,గుండె సంబంధిత సమస్యలు వున్నా ,తక్కువ ఎత్తు,తల్లి గర్భం లో ఉమ్మనీరు తక్కవ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన, హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు. ఆశాడే రోజున ప్రాథ మిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్ .వైద్య సిబ్బందికి. గర్భిణీ స్త్రీలకు ,, తల్లి మరియు బిడ్డ కు సంబ ందించిన ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని ఆదేశిం చారు . శిశు మరణాల విషయ ంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్న ఏ శిశువు ఐన నెలలు నిండక పుట్టిన , లేదా తక్కువ బరువుతో పుట్టిన ,శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడు తున్న , యన్ ఆర్ సి లో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడా లన్నారు, మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించ కూడద న్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాల న్నారు బుడ్డి పాలు తాగించడం మంచిది కాదన్నారు. ఈ సమా వేశంలో డి సి హెచ్ ఎస్ డా పాల్ రవికుమార్ ,జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా యుగంధర్ ,డా పార్వతి ,డా శంకర్ నారాయణ ,యం .పి హెచ్ ఈ ఓ లక్ష్మన్న ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి

అతీంద్రియ ధ్యానంపై విద్యార్థులకు శిక్షణ

అనంతపురం న్యూటౌన్, మార్చి 18 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులోని సాయివిజ్ఞాన్ పాఠశాలలో జేక్‌ఫోరం బృంద సభ్యులు ప్రదీప్‌కుమార్ (ఇండియా) అన్నేమెక్‌కొల్లమ్(యుఎస్ఎ), సుసాన్ పావెల్కా (యుఎస్ఎ) లిండా ప్రెస్టన్(యుకె) సారాబెన్స్(యుకె), పెర్ల్‌ల్యా ండ్స్ ఫెల్డ్(డెన్మార్క్), డొమినిక్ ల్యాండ్స్ఫెల్డ్(డెన్మార్క్) నుండి వచ్చి గత నాలుగు రోజులగా విద్యార్థులు, ఉపాధ్యాయులకు ట్రాన్ సెండెంటల్ మెడిటే షన్ (అతీంద్రియ ధ్యానం) శిక్షణ ఇచ్చారు. ఈ ప్రోగ్రాంలో పాఠశాల డైరెక్టర్లు ఎంపీ శ్రీనివాసులు, సి.కరుణా కర్‌బాబు, ప్రధానోపాధ్యాయులు జి.లావణ్య రామ్ పాల్గొన్నారు. ట్రాన్‌సెం డెంటల్ మెడిటేషన్ (టిఎం) అనేది మహర్షి మహేష్ యోగిచే అభివృ ద్ధి చేయబడిన నిశ్శబ్ద ధ్యానం యొక్క ఒక రూపం అని వారు తెలి పారు. టిఎం టెక్నిక్‌లో మంత్రం లేదా శబ్దం యొక్క నిశ్శబ్ద పునరావృతం ఉంటుంది, రోజుకు రెండుసార్లు 15 నుంచి 20 నిమిషాలు సాధన చేయబ డుతుందని చెప్పారు. టిఎం సాధన చేయడం ద్వారా ఒత్తిడి నుండి ఉపశ మనం లభించి స్వీయ అభివృద్ధి, స్పృహ యొక్క ఉన్నత స్థితిని ప్రోత్సహించే మతరహిత పద్ధతి అని విద్యా ర్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్నీ తిలకించిన విద్యార్థుల తల్లి దండ్రు లు తమ పిల్లలకు చదువుతో పాటు ఒత్తిడిని అధిగమించే ఇటువ ంటి కార్యక్రమాలు చేపట్టినందుకు పాఠశాల యజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న బృందం సభ్యులు

ఉదయం 6 గంటలకు పారిశుద్ధ్య పనులను, డంపింగ్ యార్డ్ పర్యవేక్షించిన కమిషనర్ బి బాలస్వామి

డస్ట్ బిన్ లు, చెత్త కుప్పలకు నిప్పు పెట్టకుండా పర్యవేక్షించండి కమిషనర్ బాలస్వామి

అనంతపురం మార్చి 18 ప్రభాతవార్త నగరంలో ఉన్న డంపర్ బిన్లు, చెత్త కుప్పలకు నిప్పంటించకుండా నిరంతరం నిఘా ఉంచాలని శానిటేషన్ అధికారులకు సిబ్బందికి నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి ఆదేశిం చారు. మంగళవారం పారిశుధ్య పర్యవేక్షణలో భాగంగా నగరంలో పలు ప్రాంతాలను పర్యవేక్షించి అనంతరం కంపోస్టు యార్డును ఆయన పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా కొన్నిచోట్ల డస్ట్ బిన్నుల్లో నిప్పు పెట్టడం వల్ల పొగలు రావడం ఆయన గమనించి అక్కడున్న శానిటేషన్ అది. కారులు, కార్మికులను పిలిపించి మందలించాడు. తర్వాత ఒకటవ సర్కిల్ జనశక్తి నగర్ నందు సర్వీస్ రోడ్లు, కళ్యాణ్ దుర్గం రోడ్డు బళ్ళారి రోడ్డు బైపాస్ రోడ్డు నందు పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. తర్వాత బళ్ళారి రోడ్డు సర్కిల్లో ఉన్న అన్న క్యాంటీన్ లో టిఫిన్ ఏర్పాట్లను పరిశీలి ంచడం జరిగింది. అక్కడి నుండి డంపింగ్ యార్డ్ వద్ద ఎండాకాలం అయినందున ప్రతిరోజు కూడా పొగలు వస్తున్నాయని కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో కొందరు కౌన్సిల్ సభ్యులు చెప్పారో దానికి సంబంధించి డంపింగ్ యార్డ్‌ను కమిషనర్ గారు పరిశీలి ంచడం జరిగింది. అయితే గతంలో ఉన్న బోర్లకు , పైపులైను ఏర్పాటు చేసి వాటికి స్పింక్లర్స్ ఏర్పా టు చేసి నిరంతరము వాటర్ వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా త్వరగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహులు అసిస్టెంట్ ఇంజనీరు హరీష్ , శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

కంపోస్ట్ యాడ్ తో పాటు పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న కమిషనర్

ఎన్నికలు సజావుగా జరగడానికి తగిన సూచనలు..సలహాలు

- నియోజకవర్గ ప్రత్యేక అధికారి స్పెల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున

శింగనమల, మార్చి 18 ప్రభాతవార్త

ఎన్నికలు సజావుగా జరగడానికి తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని అఖిల పక్ష పార్టీలను నియోజకవర్గ ప్రత్యేక అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, హంద్రీనీవా సుజల స్రవంతి భూ సేకరణ డిప్యూటీ కలెక్టర్ మల్లికా ర్జున పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాల యంలో ఆయన నియోజకవర్గంలోని అన్ని పార్టీల ప్రజా ప్రతినిధుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా స్వామ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను తెలపాలని అలాగే మీ ప్రాంతా ల్లో మీకు తెలిసిన ఓటర్ల చేర్పులు, మార్పులు తొలగింపులపై తమకు వివరా లను అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల తహశీ ల్దారు, ఇడిటి డిప్యూటీ తహశీ ల్దారు ప్రకాష్‌రావు, సీనియర్ అసిస్టెంట్ వెంకట రామిరెడ్డి, సిపిఐ చెన్నప్ప యాదవ్, మధుయాదవ్, తెలు గుదేశం నుంచి సి.వెంకటేష్, మాసుల్ చంద్ర మోహన్, ఎం.ఆది నారాయణ, ముంతా వెంకటేష్, బాగే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున

ధరల వ్యత్యాసానికి వ్యాపారులు మూల్యం చెల్లించుకోక తప్పదు

- గుంతకల్లు లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శంకర్ ఆకస్మిక తనిఖీలు

పామిడి, మార్చి 18 ప్రభాతవార్త

వస్తువుల ధరల్లో వ్యతాసం ఉన్నట్లైతే వ్యాపారులు భారీ మూల్యం చెల్లిం చుకోక తప్పదని గుంతకల్లు లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శంకర్ హెచ్చ రించారు. పట్టణంలోని గణపతి కిరాణాస్టోర్ గణేష్ ఎలక్ట్రికల్ శానిటరీ షాపు లో మంగళవారం గుంతకల్లు లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శంకర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కిరాణా, ఎలక్ట్రికల్, అయిల్ ట్రేడర్స్, ఫర్టిలైజర్స్, ఆటో మొబైల్ షాపుల్లో విక్రయిస్తున్న వస్తువులపై తయారీదారుల చిరునామ, తయారీ తేది, నిఖర, గరిష్ఠ ధరలు తప్పనిసరిగా ఉండాలన్నారు. వ్యాపా రులు విక్రయిస్తున్న వస్తువుల ధరల్లో వ్యత్యాసం ఉంటే నిర్వాహకులపై లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం చర్యలకు ఉపక్రమిస్తామన్నారు. గణపతి కిరాణాసో ర్‌లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి స్పెషల్ మిక్చర్ ప్యాకెట్స్‌కు తయారీ తేది, కన్స్యూమర్ కేర్ పిన్‌కోడ్ నెంబర్ లేకపోవటంతో రూ.15 వేలు, గణేష్ ఎలక్ట్రికల్ శానిటరీషాపులోని వాష్‌రూం ప్లస్‌బాక్సలకు తయారీదారుని చిరు నామ, కన్స్యూమర్ కేర్ నెంబర్ లేకపోవటం కారణంగా కేసు నమోదు చేసి రూ.20 వేల అపరాధరుపుము విధించినట్లు తెలిపారు. కిరాణా, ఎలక్ట్రికల్, అయిల్ ట్రేడర్స్, ఫర్టిలైజర్స్, ఆటోమొబైల్ షాపుల నిర్వాహకులు నిభందన లను విరుద్ధంగా వ్యవహరిస్తూ వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తూ వినియోగదారులను దోచుకుం టున్నారన్న విమర్శలు బలంగానే వినిపిస్తు న్నా యి. లీగల్ మెట్రాలజీ అధికారి ఎప్పుడో ఒకసారి కాకుండా రెగ్యులర్‌గా ఆకస్మిక తనిఖీలు చేపట్టగలుగుతే ఆయాషాపుల్లో అక్రమాల డొంక కదులు తుందని లేనిపక్షంలో వ్యాపారులు ఆడింది ఆట పాడింది పాట అన్న చందం గా వ్యవహరిస్తూ వినియోగదారులను దోచుకోవటంలో నిమగ్నమై ప్రభుత్వ ఆధాయానికి గండి కొట్టే ప్రమాదం లేకపోలేదన్నది పలువురి వాదన.

ఎలక్ట్రికల్ శానిటరీ షాపుల్లో తనిఖీలు చేస్తున్న దృశ్యం

కెనరబ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోండి

- కెనరబ్యాంక్ జనరల్ మేనేజర్ పాండురంగ మిథ్యంతయ్య

శింగనమల, మార్చి 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెంకటాంపల్లి కెనరబ్యాంక్ భవనం రిన్నోవేషన్ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్స వ కార్యక్రమానికి తిరుపతి సర్కిల్ ఆఫీస్ జనరల్ మేనేజర్ ఐ.పాండురంగ మిథ్యంతయ్య, అనంతపురం జిల్లా రీజనల్ ఆఫీస్ నుంచి రీజనల్ ఆఫీసర్ లారెన్స్, బిఎం యాదయ్య, వెంకటాంపల్లి శాఖ బ్రాంచ్ మేనేజర్ బి.రాజేంద్ర ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెనరాబ్యాంక్ ఖాతాదారులను ఉద్దేశించి వారు మాట్లాడు తూ.. ఖాతాదారులు అందరూ కెనరాబ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా కొంత మంది ఖాతాదారులను వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమ ంలో వెంకటాం పల్లి బ్రాంచ్ సిబ్బంది, అసిస్టెంట్ మేనేజర్ సుధీర్‌కు మార్, మాధవిలత, నాగేంద్ర గుప్తా, శ్రీలక్ష్మి, గౌసియా బేగం, కె.హరినాథ్, నరసింహ, బిజిసెన్ కరస్పాండెంట్ రామ్మోహన్‌రెడ్డి, షామీర్, పార్థసారధి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ మేనేజర్ పాండురంగ మిథ్యంతయ్యతో కెనరబ్యాంకు సిబ్బంది

కెనరాబ్యాంక్ భవనంను ప్రారంభిస్తునన దృశ్యం

రోల్ ఆఫ్ జియో సైన్సెస్ ఇన్ ప్రజెంట్ అండ్‌ఫ్యూచర్‌పై వర్క్‌షాప్

అనంతపురం న్యూటౌన్, మార్చి 18 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల జియాలజీ విభాగం, మైనింగ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, రాయలసీమ చాప్టర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో " రోల్ ఆఫ్ జియో సైన్సెస్ ఇన్ ప్రజెంట్ అండ్ ఫ్యూచర్" అనే అంశం పై మంగళవారం కళాశాలలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ సిమెంట్ జనరల్ మేనేజర్ సుధాకర్, జై జ్యోతి సిమెంట్స్ జనరల్ మేనేజర్ వాసుదేవన్, సాయి జియో సర్వీసెస్ కన్సల్టెన్సీ అధిపతి డాక్టర్ జి.ఈశ్వర్ రెడ్డి, రిమోట్ సెన్సింగ్‌లో ప్రతిభావంతులు అయిన ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్, జియాలజీ విభాగ ాధిపతి డాక్టర్ పి.పద్మశ్రీ మాట్లాడుతూ..కళాశాల స్థాయిలో స్టూడెంట్ చాప్టర్ నిర్వహించడం ఇదే ప్రథమం అని, ఇది చాలా హర్షనీయమైన విషయమని పేర్కొన్నారు. మైనింగ్ భవిష్య త్తు ప్రణాళికలు, మైనింగ్‌లో ఎఐ ప్రమేయ ము, మైనింగ్ ఇంజనీర్స్ అసోసి యేషన్ ఆఫ్ ఇండియా వారి సర్వీస్‌లు గురిం చి ముఖ్య అతి థులు తెలియజే శారు. అనం తరం విద్యార్థులకు మెంబర్షిప్ సర్టిఫికె ట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళా శాల జియా లజి అధ్యాపకులు డాక్టర్ కె.నాగలక్ష్మి, డాక్టర్ బి.లక్ష్మిదే వమ్మ, శ్రీరాములు, సి.లక్ష్మినారాయణ, జయలక్ష్మి, కళాశాలయూజీ, పీజీ విద్యా ర్థులు, కళాశాల క్యూఎఇ కోఆర్డినేటర్స్ జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ పద్మశ్రీ

సూపర్‌సిక్స్ పథకాలను తక్షణమే అమలు పర్చాలి

- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి

శింగనమల, మార్చి 18 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు ఇచ్చిం దని, మేనిఫెస్టోలో కూడా చాలా హామీలను పెట్టడం జరిగిందని, వాటిలో సూపర్‌సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మ ండల పరిధిలోని కొరివిపల్లి, చిన్న మట్ల గొంది గ్రామాల్లో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.నారా యణస్వామి, మండల కార్యదర్శి చిన్నప్ప యాదవ్, మధు యాద వ్, చేనేత మధుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ పథకాలైన రైతులకు అన్నదాత సుఖీభవ, ప్రతి విద్యార్థికి తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, ప్రతి మహిళకు నెలకు 1500 పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువతకు నెలకు 3వేలు నిరు ద్యోగ బృతం వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశా రు. ఈ సందర్భంగా చిన్నమట్ల గొందిలో నూతన కమిటీ కార్య దర్శిగా గంగాధర్, సహాయ కార్య దర్శి వెంకటేష్, కొరివి పల్లిలో శాఖ కార్యదర్శి రామాంజినోయు లు, సహాయ కార్యదర్శి నారా యణ స్వామి, నారాయణమ్మను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నారప్ప, ఓబుళపతి, ప్రభాకర్, నాగన్న, భయన్న, పెద్దక్క, కుళ్లాయమ్మ, సునీత, ల క్ష్మిదేవి, సూర్య నారాయణ, లక్ష్మయ్య, పెద్దక్క, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టాలి

ఏపీ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్

అనంతపురం న్యూటౌన్, మార్చి 18 ప్రభాతవార్త

స్థానిక సంస్థలలో విద్య, ఉపా ధి రంగాలలో బీసీలకు 50 రిజ ర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతపురం నగరంలో జేఏసీ కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో అమర్‌యాదవ్ మాట్లాడు తూ..తెలంగాణ రాష్ట్రం ఆ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీలకు 29 శాతం నుంచి 42 శాతానికి అన్ని రంగాలలో రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ శాసనసభ, శాసన మండలిలో బీసీ బిల్లు పెట్టి వాటిని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని తెలిపారు. ఏపీలో కూడా ఎన్డీఏ కూటమి అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆ బి ల్లును అసెంబ్లీలో తీర్మానం చేసి ఆ బిల్లును చట్టబద్రత, క్యాబినెట్ లో ఆమో దించి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బుల్లే నరేష్, పవన్, అభిరామ్, ఈశ్వరయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న ఏపీ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్

వైవి సుబ్బారెడ్డి మాతృమూర్తి భౌతిక కాయానికి నివాలులు అర్పించిన ఆలూరు

శింగనమల,

మార్చి 18 ప్రభాతవార్త

బాపట్ల జిల్లా మేదరమెట ్లలోని ఎంపి వైవి.సుబ్బారెడ్డి నివాసానికి వెళ్లి ఆయన మా తృమూర్తి పిచ్చమ్మ పార్థివ దేహానికి జిల్లా వైకాపా నాయ కులు ఆలూరు సాంబశివారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనం తరం వైవి సుబ్బారెడ్డిని పరామర్శించారు.

పిచ్చమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్న ఆలూరు సాంబ శివారెడ్డి

శ్వేతాకు శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం

అనంతపురం, మార్చి 18 ప్రభాతవార్తబ్యూరో

కడప జిల్లా దువ్వూరు మండ లానికి చెందిన కోకటం శ్వేతా శ్రీకృ ష్ణదేవరాయ విశ్వవి ద్యాలయం బ యోటెక్నాలజీ శాఖలో ఆచార్య దౌల తాబాద్ మురళీధర్ రావు పర్య వేక్షణలో "ఇన్ఫ్లుయెన్సెస్ ఆఫ్ పె స్టిసైడ్స్ ఆన్ మైక్రో ఆర్గానిజమ్స్ అండ్ దేర్ ఎంజాయ్ ఆక్టివిటీస్ ఆన్ ప్యాడి" అనే అంశంపై పరిశోధనకు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఆమెకు పిహెచ్‌డి డిగ్రీ ప్రధానం చేసింది. వరి నేలల్లో సూక్ష్మ జీవులపై పెస్టిసై డ్స్ కార్యకలాపాలను ఎలా ప్రభావితం చేస్తాయో అర్థం చేసుకోవడానికి ఈ పరిశోధన ముఖ్యం. ఇది నేల ఆరోగ్యం, పోషక సైక్లింగ్, సూక్ష్మజీవుల సమ తుల్యతపై వారి ప్రభావాన్ని అధ్యయనం చేస్తుంది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు చెన్నప్ప, ఈశ్వరమ్మ, అక్క జోత స్న, చెల్లెలు జాయ్‌సమంత బంధుమిత్రులు, పరిశోధక మిత్రులు గాయిత్రి, హరీష్ కుమార్, తెలుగు శాఖ అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ నానీల నాగేంద్ర తదితరులు శ్వేతాకు శుభాకాంక్షలు తెలియజేశారు.

డాక్టరేట్ పట్టాను ప్రధానం చేస్తున్న దృశ్యం

రాజకీయాలకు తమకెలాంటి సంబంధం లేదు

- గొల్లపల్లి సీతారామయ్య వారసులు నరేంద్ర బాబు, హరిప్రసాద్

అనంతపురం కల్చరల్,

మార్చి 18 ప్రభాతవార్త

తమకు ఎలాంటి రాజకీయ పార్టీ లకు సంబంధం లేదని గొల్ల పల్లి సీతా రామయ్య వారసు లు గొల్లపల్లి నరేంద్ర బాబు, గొల్లపల్లి హరిప్ర సాద్‌లు మీడ యాకు ఒక ప్రకటన ద్వారా తెలి యజేశారు. తమ తాతల ఆస్తి అయిన సర్వే నెంబర్ 106 1ను కొంత మంది ఆక్రమించడంతో తాము హైకో ర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించామ న్నారు. ఇటీవల కోర్టు ఆదేశాల ప్రకారం ఆ సర్వేనెంబ ర్‌లో ని అక్రమ కట్టడాలను, నిర్మాణాలను జిల్లా యంత్రాంగం దగ్గరుండి తొలగిం చిందన్నారు. తమ ఆస్తి కోసం దాదాపు 40 ఏళ్ల నుంచి పోరాడా మని, భూక బ్జా తప్పు, చట్టవిరుద్ధం అనడానికి ఇదొక నిదర్శనమన్నారు. తమ ఆస్తిలోని అక్రమ కట్టడాలు, నిర్మాణాలను తొలగించడానికి చట్ట బద్ధమైన విధిని నిర్వహించిన కలెక్టర్, ఎస్పీ, ఆర్డీవో, డీఎస్పీ, తహసిల్దార్, పోలీసుల కు, రెవెన్యూ సిబ్బందికి కృతజ్ఞతలు అన్నారు.

మాట్లాడుతున్న గొల్లపల్లి సీతారామయ్య వారసులు. హరి ప్రసాద్, గొల్లపల్లి నరేందర్ బాబు

పంచాయతీలను తనిఖీ చేసిన డిపిఒ నాగరాజునాయుడు

అనంతపురం కలెక్టరేట్,

మార్చి 18 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం లోని పంచాయితీల పరిశుభ్రతను జిల్లా పంచాయతీ అధికారి నాగ రాజునాయుడు మంగళవారం పరిశీ లించారు. స్థానిక డిపిఒ కార్యాల యంలో పంచాయతీల పరిశుభ్ర తలపై పలు అంశాలను ఆయన ప్రభాతవార్తకు తెలియచేశారు. అనం తపురం రూరల్ మండలంలోని కందుకూరు గ్రామ పంచాయతీని ఆకస్మిక తనిఖీ చేశామన్నారు. గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని, పారిశుధ్య పనులను పర్యవేక్షిం చడం జరిగిందన్నారు. వాటర్ ట్యాంక్ వద్ద వున్న చెత్త అలాగే రోడ్డు మీద వున్న ఓపెన్ మ్యాన్ హోల్స్ చూసి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని క్లాప్ మిత్ర సిబ్బందిని ఆయన ఆదేశించారు.

పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న డిపిఒ నాగరాజునాయుడు

మెడికల్ షాపులలో ఔషధ నియంత్రణ అధికారుల తనిఖీలు

అనంతపురం వైద్యం మార్చి 18 ప్రభాతవా ర్తడాక్టర్ ప్రెస్క్రి ప్షన్ లేకుండా యాంట ీబయో టిక్స్, స్టెరాయిడ్స్, మత్తును కలిగించే మందులు అమ్

04ATP18_04ATP18.qxd 18-03-2025 PM 11:00 Page 1

అసెంబ్లీలో ఫోటో సేషన్ నా జీవితంలో ఓ మైలు రాయి గా నిలిచిపోతుంది

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, మార్చి 18, ప్రభాతవార్త

అసెంబ్లీ ఆవరణంలో బడ్జెట్ సమావేశాల ముగింపు సందర్భంగా దిగిన ఫోటో శాసనసభ్యులందరికీ తమ జీవితంలో ఎప్పటికీ మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారం శాసన సభ్యులతో నిర్వహించిన ఫోటో సేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, శాసనమండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలసి ఎమ్మెల్యే ఫోటో సేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాటాడుతూ, ఈ శాసనసభ సభ్యుల్లో తాను కూడా ఉండటం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. చిన్న వయసులోనే పుట్టపర్తి నియోజక వర్గ ప్రజలు నాకు అత్యంత పెద్ద బాధ్యత అప్పగించారని, మామ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీస్సులతో పల్లె కుటుంబంపై మరో సారి అత్యంత నమ్మకం ఉంచి పుట్టపర్తి నియోజవర్గ ప్రజలు నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపినందుకు వారికి పల్లె కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఈ బడ్జెట్ సమావేశాలు నాకు ఎంతో మంచి అనుభవాన్ని ఇచ్చాయి. ఎంతో మంచి వాతావరణంలో ఈ సమావేశాలు నిర్వహించిన అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు. మరి ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల అనేక సమస్యలను ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించే అవకాశం నాకు దక్కినందుకు నా నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి వందనాలు తెలుపుకుంటున్నాను. అనంతరం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం లో శాసనసభ్యులకు ప్రభుత్వం నిర్వహించిన క్రీడా పోటీల్లో భాగంగా టగ్ ఆఫ్ వార్ క్రీడల్లో పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు వారి ఎమ్మెల్యేల బృందం విజయం సాధించారు.

మూడు రోజుల్లో మూడు చైన్ స్నాచింగ్ లు

హిందూపురంలో రెచ్చిపోతున్న దొంగలు

హిందూపురం మార్చి 18 ప్రభాతవార్త

చైన్ స్నాచింగ్‌లు, దేవాలయాలలో దొంగతనాలు, ఇళ్లల్లో దోపిడీలు హిందూపురంలో నిత్య కృత్యంగా మారిపోయాయి. దొంగతనాల నియంత్రణలో పోలీస్ శాఖ విఫలమవుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హిందూపురం టూ టౌన్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మూడు రోజుల్లో మూడు చైన్ స్నాచింగ్ సంఘటనలు చోటు చేసుకోవడం ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. మూడు రోజుల కిందట విద్యానగర్ లో తన ఇంటి వద్ద చిల్లర అంగడి నిర్వాహకురాలి మెడలో నుంచి ఉదయం బంగారు గొలుసును దొంగలు లాక్కెళ్ళారు. మరోవైపు మంగళవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకేరోజు రెండు సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఉదయం 6 గంటల సమయంలో ఆర్ పి జి టి కాలనీలో సువర్ణమ్మ అనే మహిళ ఇంటి వద్ద చెత్త ఊడ్చుతుండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన అగంతకుడు ఆమె మెడలో నుంచి 50 గ్రాముల బంగారం మాంగళ్యం చైన్ లాక్కుని పరారయ్యాడు. ప్రతిఘటించేందుకు ప్రయత్నించి ఆమె కేకలు వేసినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో ఆమె వన్ టౌన్ స్టేషన్ చేరుకొని పోలీసులకు ఫిర్యాదు. చేశారు. ఈ చోరీ జరిగిన గంటలోపే పట్టణంలోని శ్రీ బాలాజీ నగర్‌లో మరో సంఘటన జరిగింది. కరణం నిర్మల మ్మ (60) ఉదయం ఏడు గంటల ప్రాంతంలో ఇంటి ముందు చెత్త ఊడ్చుతుండగా ఎర్ర రంగు ద్విచక్ర వాహనం లో వచ్చిన అగంతకుడు ఆమె మెడలోని మాంగల్యం చైన్ తస్కరించేందుకు విఫలయత్నం చేశాడు. బంగారు గొలుసును ఆమె గట్టిగా పట్టుకొని దొంగ చేతికి చిక్కకుండా ప్రతి ఘటిస్తూ గట్టిగా కేకలు వేసింది. చుట్టుపక్కల ఇళ్లవారు బయటకు వస్తారన్న భయంతో దొంగ వెంటనే తన ద్విచక్ర వాహనంలో అక్కడి నుంచి పరార య్యాడు. తన పుట్టింటి వారి నుంచి వచ్చిన 80 గ్రాములున్న మాంగళ్యం గొలుసు రక్షించుకున్నానని ఆమె అన్నారు. వాహనంపై దొంగ ఒక్కడే వచ్చాడని, ఆ సమయంలో వీధిలో జన సంచారం లేదని ఆమె చెప్పారు. చైన్ లాక్కునే సమయంలో పెనుగులాట జరగడంతో నిర్మలమ్మ మెడ పై గీచుకుపోయి కొద్దిగా గాయం అయింది. ఇదిలా ఉండగా హిందూపురంలో ఒక డీఎస్పీ నలుగురు సిఐ లు, ఎస్సైలు ఉన్నప్పటికీ నేరాల నియంత్రణలో పోలీస్ శాఖ సఫలీకృతం కావడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. గతంలో రాత్రి వేళల్లో దాదాపు అన్ని ప్రాంతాల్లో పోలీసులు నైట్ బీట్ నిర్వహించేవారు. నేడు అది కరువైంది. పోలీస్ సిబ్బంది కొరత ఉందని, పని ఒత్తిడి ఎక్కువైందని పోలీస్ వర్గాలు చెబుతున్నప్పటికీ సమర్థించుకొనేందుకు అవే కారణాలు

ఘటనను వివరిస్తున్న నిర్మలమ్మ

దొంగ నుంచి కాపాడుకున్న మాంగళ్యం చైన్

కాకూడదు. రెండు నెలల కిందట రోజుల వ్యవధిలో హిందూపురం టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లో పరిధిలో 5 దేవాలయాల్లో వరుసగా దుండగులు దొంగతనాలకు తెగబడ్డారు. శ్రీ సత్య సాయి జిల్లాలో అతిపెద్ద పట్టణమైన హిందూపురంలో నేరాల సంఖ్య కూడా పెరుగుతుం డడంతో జిల్లా ఎస్పీ రత్న ప్రత్యేక సమీక్షలు నిర్వహించి పలుమార్లు పోలీసులకు దిశ నిర్దేశం చేశారు. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో కొందరు పోలీసుల్లో మార్పు రాకపోవడం విమర్శలకు దారితీస్తుంది. పొద్దున లేస్తూనే ఏ సమస్యలపై బాధితులు స్టేషన్ కు వస్తారా.. వారి నుంచి ఏదో ఒక విధంగా డబ్బులు గుంజుదామా అన్న విధంగా వ్యవహరిస్తున్న కొందరి తీరు పోలీస్ శాఖకు అప్రతిష్ట తెస్తోంది. పాత నేరస్తుల కదలికలు, ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి దొంగతనాలకు పాల్పడుతున్న వారిపై నిఘా పెట్టి ఎప్పటికప్పుడు పోలీస్ శాఖ సమీక్షించుకొని నేరాల అదుపుకు చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. చైన్ స్నాచింగ్ ఘటనలపై డిఎస్పి మహేష్ ప్రభాత వార్తతో మాట్లాడుతూ ఒకే రోజు రెండు ఘటనలు జరిగిన ప్రాంతాల్లో సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలిస్తున్నామని చెప్పారు. నేరాల నియంత్రణ, విచారణ కోసం వెయ్యికి పైగా సిసి కెమెరాలు పటణంలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. ఇటీవల ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాలతో ఒక ప్రైవేట్ సంస్థ విరాళంగా ఇచ్చిన 250 సీసీ కెమెరాలు త్వరలో ఏర్పాటు చేయనున్నామని అన్నారు. అంతేకాకుండా నేరాల అదుపునకు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని అన్నారు.

తాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం చేస్తే చరిత్ర క్షమించదు

- జగన్‌పై కక్షతో ప్రాజెక్టులను ఆపొద్దండి - గ్రీన్ ట్రిబ్యూనల్ ముందు సమర్ధవంతంగా వాదనలు వినిపించండి - మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 18 ప్రభాతవార్త

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ తాగునీటి ప్రాజెక్టునిర్మాణంపై నిర్లక్ష్యం చేస్తే చరిత్ర క్షమించదని సీఎం చంద్రబాబునాయుడుకు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు గ్రీన్ ట్రిబ్యూనల్ అనుమతులు నిరాకరించడం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. గ్రీన్ ట్రిబ్యూనల్ ముందు సమర్ధవంతంగా వాదనలు వినిపించడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంను మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని, ప్రాజెక్టు పూర్తి అయితే జగన్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచనతో చంద్రబాబు నాయుడు ట్రిబ్యూనల్ ముందు వాదనలు సమర్ధవంతంగా వినిపించ లేకపోయారన్నారు. వాస్తవానికి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం వల్ల రాయలసీమతోపాటు నెల్లూరు, చెన్నైకి సాగునీరు, తాగునీరు అందించాలన్న ఆలోచనతో నాడు సీఎం జగన్‌మో హన్‌రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. రాయలసీమ ఎత్తిపోతుల పథకం ద్వారా చెన్నైకి నీటి సరఫరా చేయాలంటే తెలుగుగంగ ప్రదాన కాలువపై ఉన్న వెలుగోడు రిజర్వాయర్, సోమశీల, పండమేరు రిజర్వాయర్లను కలిపి 35.23 టీఎంసీలు ని ల్వ ఉండాలని, అప్పు డు చెన్నైకి 15 టీఎంసీల నీరు సరఫరా చేయ డా నికి అవకాశం ఉంటు ందన్నారు. ఇప్పటికే తె లంగాణ ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టు నుంచి యదేచ్ఛగా నీటిని విని యోగించుకుంటోందని, అయినప్పటికీ చంద్రబాబు ప్రభు త్వం దాన్ని అడ్డుకోవడంలో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంద న్నారు. ఇప్పటికైనా చంద్ర బాబునాయుడు రాయల సీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజ ెక్టునకు గ్రీన్ ట్రిబ్యూనల్ అనుమతి కోసం కేంద్రంలో భాగస్వాములుగా ఉన్నందున ప్రత్యే క దృష్టి సారించాలని ఆయన సూచించారు. లేదంటే రానున్న రోజుల్లో రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నీరులేని ప్రాజెక్టులుగా మారే పరిస్థితి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కొనసాగించడమే కాకుండా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చంద్రబాబునాయుడు దృష్టి సారించాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక నైపుణ్యమే కీలకం - జిల్లా ఎస్‌పి పి.జగదీష్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 18 ప్రభాతవార్త

సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక నైపుణ్యమే కీలకమని జిల్లా ఎస్‌పి పి.జగదీష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని పోలీసు అధికారులకు "సైబర్, ఇతర నేరాలలో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్"పై వర్క్‌షాప్ నిర్వహించారు. హైదరాబాద్ నుండి వచ్చిన సైబర్ ఎక్స్పర్ట్ రామాంజినేయులు చేత సైబర్ నేరాల శోధనలో పాటించా ల్సిన మెళకువలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అధిక సం ఖ్యలో జరుగుతున్న సైబర్ మోసాలు అరికట్టేందుకు, కేసులు సులభతరంగా ఛేదించేందుకు సాంకేతిక నైపుణ్యంతో పాటు శోధన ఎంతో ముఖ్యమన్నారు. కేసు ఛేదనలో ప్రతీ అంశాన్ని కీలకంగా తీసుకోవాలని నైపుణ్యం అనేది నిరంతర ప్రక్రియ ద్వారా లభిస్తుందన్నారు. నేరాల తీరు మారుతున్నాయని, ప్రతి నేరం, సైబర్‌క్రైం సాంకేతికతతో ముడిపడి వుందన్నారు. ఈ నేరాలను ఛేదించేందుకు ప్రత్యేకమైన శిక్షణ, వృత్తి నైపుణ్యం అవసరమన్నారు. దీనిని మెరుగుపరు చుకుంటే సైబర్ నేరాలు ఛేదించవచ్చన్నారు. ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని ముున్ముందు పోలీసు శాఖకు సవాల్‌గా నిలిచే సైబర్ నేరాలకు అడ్డు కట్ట వేయాలని ఎస్‌పి సూచించారు. ఈ సమావేశంలో పలువురు డీఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి జగదీష్

పాల్గొన్న పోలీసు అధికారులు

నరసింహస్వామి రథోత్సవం సందర్భంగా పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు

- పట్టణ సిఐ డివి.నారాయణరెడ్డి

కదిరి, మార్చి 18 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 2వ తేదిన నరసింహస్వామి రథోత్సవం వేడుకలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పట్టణ సిఐ డివి.నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో మీడియా సమావేశంలో సిఐ మాట్లాడుతూ.. ఈనెల 19 నుంచి సాయంత్రం 4 గంటల నుంచి 20వ తేది అర్ధరాత్రి వరకు పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించామని, అందరు నిబంధనలను పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. వేమారెడ్డి సర్కిల్‌లో అనంతపురం మదన్‌పల్లి నుంచి హజుందూపురం, బెంగుళూరు వెళ్లేందుకు ప్రస్తుతం వెళ్తున్న విధంగా కాకుండా భారీ వాహనాలు, ఆర్టిసి బస్సులు ఇతరాత్ర నాలుగు చక్రాల వాహనాలను హిందూపురం క్రాస్ నుంచి టెంపుల్‌వైపు వెళ్లకుండా ఆంక్షోలు విధించామన్నారు. పై వాహనాలు పుటా గుల మీదుగా లేదా మదనపల్లి రోడ్డు, దేవర చెరువు వద్దగల కొత్తబైపాస్ మీదుగా హిందూపురం, బెంగుళూరుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. వేమారెడ్డి సర్కిల్ నుంచి టవర్‌క్లాక్ వరకు గల పరిసర ప్రాంతాల ప్రజలు ఎటువంటి పరిస్థితుల్లో వారి కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు హిందూపురం క్రాస్ నుంచి టెంపుల్ వైపు వెళ్లకుండా ఆంక్షలు విధించామన్నారు. వారికి సంబంధించిన వాహనాలను వేమారెడ్డి సర్కిల్ నుంచి టవర్‌క్లాక్ వద్ద నుంచి కోర్టు రోడ్డు వైపు వెళ్లాలన్నారు. రాయలసీమ సర్కిల్ దాటి హిందూపురం వైపు ఎటువంటి వాహనాలు, మోటారు సైకిళ్లు వెళ్లడానికి పూర్తిగా అనుమతి లేదని, వలిసాబ్ రోడ్డు నుంచి వాహనదారులు వచ్చినట్లైతే అటువంటి వాహనాలను టవర్‌క్లాక్‌మీదుగా బయటికి వెళ్లాలన్నారు. మార్కెట్, చౌక్ సర్కిల్, జీమాన్ సర్కిల్ మార్కెట్ నుంచి చౌకబజారు, హెబ్బాల్‌రోడ్డు శివాలయం వచ్చే వాహనాలకు అనుమతి లేదని సదరు వాహనాలు మార్కెట్ వై.జంక్షన్ వరకు అనుమతి ఉన్నదని అక్కడి నుంచి ఖాళీ నడకన మడ వీధులలో వెళ్లాల్సి ఉంటుందన్నారు. వెలుగు కార్యాలయం హిందూపురం, బెంగుళూరు వైపు నుంచి పట్టణంలోకి వచ్చే భారీ వాహనాలు పట్టణంలోకి రాకుండా ఆంక్షలు విధించామని, వారు కొత్త బైపాస్ మ ఈదుగా వారివారి ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. హిందూపురం(పోలీస్‌చెక్‌పోస్టు), హిందూపురం, బెంగుళూరు, కదిరి ఆర్టిసి బస్టాండ్ నుంచి బైపాస్ మీదుగా వెళ్లే ఆర్టిసి బస్సులు, రింగ్‌రోడ్డు నుంచి అగ్రికల్చర్ కార్యాలయం వద్ద ఉన్న తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఆర్టిసి బస్టాండ్ వరకు అనుమతించడం జరుగుతుంది తప్పా ఎటువంటి పరిస్థితుల్లో ఆర్టిసి వారు గుడివైపు వచ్చేందుకు వీలు లేదన్నారు. పార్కింగ్ స్థలాలు వేరువేరు ప్రాంతాల నుంచి వాహనాల్లో వచ్చే భక్తులు సౌకర్యార్థం కదిరి పట్టణంలోని ప్రభుత్వ బాయ్స్ జూనియర్ కళాశాల కాలేజ్ (గ్రౌండ్) ఆర్ అండ్‌బి అతిథి గృహం, నానాదర్గా గ్రౌండ్, అగ్రికల్చర్ యూనివర్సిటీ, ఔటోఫీల్డ్, సున్నపుగట్ట తాండా వెళ్లే మార్గంలో వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలను అందరూ పాటించాలని ఆయన కోరారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ రత్న ఉత్తర్వుల మేరకు 500 సివిల్ పోలీస్ సిబ్బందితో, 200 మంది స్పెషల్ పార్టీ ఆర్మ్‌రిజర్వ్ పార్టీ, ఏపిఎస్‌పి పార్టీలతోగట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. స్వామివారి రథోత్సవం దృష్ట్యా పట్టణంలోని ఎలాంటి దొంగతనాలు జరగకుండా ప్రత్యేక క్రైం పార్టీ సిబ్బందితో మఫ్టీ పోలీసులు నిఘా ఉంచామని డ్రోన్, అత్యాధునిక నిఘా నేత్రాలు ఏర్పాటు చేసినట్లు సిఐ తెలిపారు.

మాట్లాడుతున్న సిఐ డివి.నారాయణరెడ్డి

షటిల్‌లో విజేతగా నిలిచిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి జట్టు

దగ్గుపాటి ప్రసాద్ వర్సెస్ నాదెండ్ల మనోహర్ మధ్య షటిల్ పోటీలు

జనసేన జట్టుపై టిడిపి జట్టు విజయం

అనంతపురం, మార్చి 18, (ప్రభాతవార్త బ్యూరో)

విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన షటిల్ పోటీల్లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జట్టు విజయం సాధించింది. టిడిపి ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, వెనిగళ్ళ రాము ఒక జట్టుగా, జనసేన ఎమ్మెల్యేలు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, బొమ్మిడి నాయకర్లు ఒక జట్టుగా షటిల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి మంచి షాట్స్‌తో ఆకట్టుకున్నారు. జనసేన జట్టుపై టిడిపి జట్టు విజయం సాధించింది. ఎంతో స్నేహపూర్వకంగా జరిగిన ఈ పోటీలు తమకు ప్రత్యేక అనుభూతిని నింపాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

షటిల్ ఆడుతున్న అర్బన్ ఎంఎల్‌ఏ దగ్గుపాటి ప్రసాద్

తోటి ఎమ్మెల్యేలతో కలిసి అరకు కాఫీ తాగిన ఎమ్మెల్యే సునీత

అనంతపురం, మార్చి 18, ప్రభాతవార్త బ్యూరో

అసెంబ్లీ ఆవరణంలో బడ్జెట్ సమావేశాల ముగింపు సందర్భంగా దిగిన ఫోటో శాసనసభ్యులు అందరికి ఎప్పటికీ గుర్తుంటుందని రాప్తాడు ఎమ్మెల్యే పరి టాల సునీత అన్నారు. మంగళవారం రోజు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్పీకర్ చింతకా యల అయ్యన్నపాత్రుడు, శాసనమండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలంతా కలసి ఫోటోలు దిగారు. ఆ తర్వాత మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో ఫోటో దిగారు. ఈ సందర్భంగా తన అభిప్రాయాలను ఎమ్మెల్యే సునీత పంచుకున్నారు. ఈ శాసనసభ సభ్యుల్లో తాను కూడా ఉండటం గర్వకారణంగా ఉందన్నారు. ప్రజలు నన్ను నాలుగవసారి గెలిపించి అసెంబ్లీకి పంపినందుకు వారికి ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. ఈ బడ్జెట్ సమావేశాలు ఎంతో మంచి వాతావరణంలో జరిగాయన్నారు. తొలిరోజు వైసిపి శాసనసభ్యులు వ్యవహరించిన తీరు మినహా ఈ సమావేశాలు ఎంతో సంతృప్తినిచ్చాయన్నారు. కొన్ని సందర్భాల్లో మా నియోజక వర్గ సమస్యలు మాట్లాడేందుకు అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. మరోవైపు దక్షిణ భారతదేశంలో ఎంతో పేరు పొందిన అరకు కాఫీ కి సంబంధించిన స్టాల్ ను అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితరులతో కలసి స్పీకర్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మె ల్యే సునీత అరకు కాఫీ తాగారు. అరకు కాఫీకి ఒక ప్రత్యేకత ఉందని... ఏపీలోనే కాకుండా దేశంలోనే ఇది ఒక బ్రాండ్ అని ఆమె కొనియాడారు...

తోటి ఎమ్మెల్యేలతో కలిసి అరకు కాఫీ తాగిన ఎమ్మెల్యే సునీత

యాడికిలో 35 టన్నుల చౌక బియ్యం స్వాధీనం

: రెవెన్యూ, పోలీసుల సంయుక్త సోదాల్లో వెలుగులోకి - ఉన్నతాధికారుల ఆదేశాలతోనే సోదాలు

యాడికి(తాడిపత్రి), మార్చి 18, ప్రభాతవార్తః

యాడికిలో రెవెన్యూ, పోలీసు అధికారులు నిర్వహించిన సంయుక్త దాడుల్లో మంగళవారం 35 టన్నులకు పైగా చౌక బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. 30 కిలో బరువుతో ఉన్న 1,175 బస్తాల చౌక బియ్యాన్ని యాడికి-రాయలచెరువు మధ్యన ఉన్న ఓ గోదాములో స్వాధీనం చేసుకొని స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. కేఏ 28 ఏఏ 8998 కంటైనర్‌లో వెయ్యి బస్తాలు, గోదాములో 175 బస్తాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఎస్‌డీటీ మారుతిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ సం యుక్త దాడులు నిర్వహించినట్లు, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. పట్టుబడిన బియ్యాన్ని, వాహనాన్ని స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించినట్లు రెవెన్యూ అధికారులు అన్నారు.

గోదాములో స్వాధీనం చేసుకున్న 175 బస్తాల బియ్యం

కంటైనర్‌లో స్వాధీనం చేసుకున్న 1,000 బస్తాల బియ్యం

స్పెషల్ ఆపరేషన్ తో కిడ్నాపర్ల ఆట కట్టు

ముగ్గురి ప్రాణాలు కాపాడిన సత్యసాయి జిల్లా పోలీసులు - పోలీసుల అదుపులో కర్ణాటక ముఠా రూ II, లక్షల నగదు అందిన మరో ఐదు కోట్లు డిమాండ్ - 3 తుపాకులు 7 తూటాలు..రూ.1,50,000, నగదు.. రెండు వాహనాలతో పాటు ఒక కత్తి స్వాధీనం - జిల్లా ఎస్పీ వి. రత్న

శ్రీ సత్య సాయి జిల్లా, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి:

స్పెషల్ ఆపరేషన్ చేపట్టి కిడ్నాప్ గురైన వ్యక్తితో పాటు మరో ముగ్గురు ప్రాణాలు కాపాడినట్లు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి. రత్న తెలియజేశారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలోఎస్పీ వెల్లడించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మడకశిర మండలం, బీటీ.పల్లి గ్రామానికి చెందిన ఆర్.మను ఊరఫ్ మనోహర్ అను అతను మధుగిరి తాలూక, పుట్టేనహళ్లి గ్రామం నందు అదృష్ట భైరవి అనే గుడిని కడుతూ అక్కడే నివాసం ఉన్నాడు . అప్పుడప్పుడు అతని స్వంత గ్రామం కు అ వచ్చి పోయేవాడని, ఇదే క్రమంలో ముద్దాయిలు సిద్దగంగప్ప, వయసు 39 సం,,లు తండ్రి. తిమ్మప్ప, తీగల కులం, హంత్రాస్ హళ్లి, పీవీసి పైప్ వ్యాపారము, తుముకూరు జిల్లా కర్ణాటక రాష్ట్రం. (ఏ 1). టి.ఈ.రాజేష్, వయసు 33 సం,, లు తండ్రి ఈరన్న, కుర్గిస్ కులం, వ్యాపారం, కుంబర గడిగె గ్రామం, సోమవారపేట తాలూక, కొడగు జిల్లా, కర్ణాటక రాష్ట్రం(ఏ 2). ఎన్.ప్రకాష్, వయసు 47 సం,, లు తండ్రి. నాగరాజు, వక్కలిగ కులం, హగాలగురి గ్రామం, సేంద్రియ పదార్థాల మార్కెటింగ్ వ్యాపారము, చిక్కబల్లాపూర్ జిల్లా కర్ణాటక రాష్ట్రం. (ఏ 3). దక్షిణ మూర్తి, వయసు 44 సం,,లు తండ్రి. శివరుద్రప్ప, లింగాయత్ కులం, కూలి, మార్కెట్ ఏరియా, తుమకూరు టౌన్ మరియు జిల్లా కర్ణాటక రాష్ట్రం. (ఏ 4). లక్ష్మన్న, వయసు 49 సం,, లు తండ్రి. సిద్దప్ప, తీగల కులం, వ్యవసాయం, మనేనయకన హళ్లి, కొరటగేరే తాలూక, తుమకూరు జిల్లా కర్ణాటక రాష్ట్రం. (ఏ 5). రఘు, వయసు 31 సం,,లు తండ్రి. నారాయణస్వామి, కురబ కులం, వ్యవసాయం, మంచేపల్లి, చిక్కబల్లాపూర్ జిల్లా కర్ణాటక రాష్ట్రం. (ఏ 6). అనిల్ కుమార్.బీలీ, వయసు 42 సం,, లు తండ్రి. మరిలింగయ్య, వక్కలిగ కులం, వ్యాపారం, రాజరాజేశ్వరి నగర్, బెంగళూరు. కర్ణాటక రాష్ట్రం. (ఏ 7) తెలిపిన ముద్దాయిలు చెడు వ్యసనాలకు అలవాటుపడి, సులభముగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గుప్త నిధులు తీయడం ద్వారా డబ్బులు సులభముగా సంపాదించవచ్చు అని భావించి, ఇప్పటికీ 4 నెలల క్రితం పై తెలిపిన ముద్దాయిలు పుట్టేనహళ్లి గ్రామం, మధుగిరి తాలూకా నందు గల అదృష్ట భైరవి గుడి వద్దకు వచ్చి ఆర్.మను ఊరఫ్ మనోహర్ అను అతనిని కలిసి మాకు తెలిసిన వారి యొక్క పొలం నందు గుప్త నిధులు ఉండినవి అని వాటిని బయటకు తీయవలసిందిగా కోరారు. అందుకు అతను ఒప్పుకోకపోవడంతో తాము అదృష్ట భైరవి గుడి వద్ద పూజలు, సేవలు చేసుకొని ఉంటామని అతనిని నమ్మించి ఒప్పించినారు. మనోహర్ అతను చిన్న వయసులోనే అదృష్ట భైరవి అనే పెద్ద గుడిను కడుతూ అక్కడ ఎక్కువ ఆస్తిని, ఫార్చునర్ కారు